కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ వారి
బసంతకుసుమాకర రస.
మూత్రవ్యాధులను, వాతవ్యాధి సంబంధమైన వ్యాధులను నశింపచేయును.
కవిరాజ్ ఎన్. ఎన్. సేన్ & కంపెనీ,
ప్రైవేట్ లిమిటెడ్.
18/1, & 19, లోయర్ చిత్పూర్ రోడ్డు,
కలకత్తా - 1.

Regd. No. M. 1118

సంపుటం 46· సంచిక 41

ఆంధ్రపత్రిక

FOUNDER DESODHARAKA K. NAGESWARA RAO

బుధవారం 13-5-1959 THE ANDHRA PATRIKA - MADRAS 4 పుటలు 7 న॥ పై॥

ఐరిస్ సిరాలు ఫౌన్ టెన్ కలములకు చాల మంచివి.
RESEARCH CHEMICAL LABORATORIES MADRAS-4 BANGALORE-3
సర్వీ కెమికల్ లేబరేటరీస్, మద్రాసు-4, బెంగుళూరు-3.

ఒరిస్సాలో మిశ్రమప్రభుత్వస్థాపనకు భారతకాంగ్రెస్‌సంఘఆమోదం

జనీవాలో అగ్రరాజ్య విదేశాంగ మంత్రులచర్చలుమొదలు

ఉభయ జర్మనీలు సలహాదార్లుగా పాల్గొనడానికి రష్యా సమ్మతి

జెనీవా, మే 11: అగ్రరాజ్యాల మధ్య జర్మన్ ప్రాతినిధ్యాన్ని గురించి వచ్చిన తగాదా తేలి, విదేశాంగమంత్రుల సభ నేటిరాత్రి 10-30 గంటలకు ప్రారంభమైంది. ఉభయ జర్మనీలు సలహాదార్లుగా పాల్గొనడానికి రష్యా ఆమోదించింది. రౌండ్ టేబిల్ (గుండ్రనిబల్ల) సమావేశానికి పాశ్చాత్యులు ఒప్పుకున్నారు.

సమితి కార్యదర్శి ఈ విదేశాంగ మంత్రులకు స్వాగతం చెప్పారు. సమావేశం 45 నిమిషాలపాటు సాగి, రేపు రాత్రి 8 గంటలదాకా వాయిదా పడింది.

సభకు బ్రిటిష్ విదేశాంగమంత్రి శ్రీ సెల్విన్ లాయిడ్ అధ్యక్షత వహించారు. ఆయన ఇల్లా అన్నారు: ఈ సమావేశంలో అన్ని సమస్యలు పరిష్కారం అవుతాయని ఎవరూ అనుకోడంలేదు. అయితే, మనలో మనకు విభేదాలు తెచ్చిపెడుతున్న ప్రధాన సమస్యల స్వరూపాన్ని అర్థం చేసుకోడానికి, ఈ సమావేశం తోడ్పడితే అది చాలు. ఇందుకోసం అంతా గట్టిగా ప్రయత్నం చేస్తున్నారన్నే నేను ఆశిస్తున్నాను."

అగ్రరాజ్యాలమధ్య జర్మన్ ప్రాతినిధ్యాన్ని గురించి వచ్చిన తగాదా కారణంగా ఈ సమావేశం అనుకున్నదానికంటే 2½ గంటలు ఆలస్యంగా ఆరంభమైంది. ఇవ్వాళ్లే ఉదయం పాశ్చాత్యరాజ్యాల విదేశాంగమంత్రులు రష్యా విదేశాంగమంత్రి శ్రీ గ్రోమికోను కలుసుకొని, ఈ జర్మన్ ప్రాతినిధ్యం తగాదాను, బల్లల తగాదాను ఒక విధంగా పరిష్కారం చేసుకోగల్గారు.

రౌండ్‌టేబిల్ సమావేశం

తూర్పు పశ్చిమజర్మనీల ప్రతినిధులు సలహాదార్లుగా ఈ సభలో కూర్చొనానికి రష్యా ఆమోదించింది. రష్యా కోరినట్లు గుండ్రనిబల్లను వేయించడానికి పాశ్చాత్య రాజ్యాలు ఆమోదించాయి. అగ్రరాజ్య విదేశాంగ మంత్రులు గుండ్రని బల్లను ఉపయోగించాలని, ఉభయజర్మన్‌ల ప్రతినిధులకు వేరేబల్లలు ఏర్పాటు చేయాలని వీరు నిశ్చయించుకున్నారు.

అంతేకాక, పాశ్చాత్య రాజ్యాలు ఇంకో అందుకు గూడా ఆమోదించాయి. తూర్పు జర్మన్ ప్రతినిధులు ఈ సమావేశంలో మాట్లాడితే తమకు అభ్యంతరం లేదని చెప్పాయి. అయితే ఇందుకుగూడా ఒకమరతువుంది. ఈ మాట్లాడ్డానికి, నాల్గు అగ్రరాజ్యాలు ఏకగ్రీవంగా ఆమోదించారు. పాశ్చాత్య రాజ్యాలను ఇంతవరకు లొంగదీయగల్గడంలో శ్రీ గ్రోమికో ప్రతిభను అంగీకరించక తప్పదని పరిశీలకులు భావిస్తున్నారు. అంతర్జాతీయంగా తూర్పుజర్మనీని గుర్తింపజేయడానికి ఇది కొంత పనిచేస్తుందని అంటున్నారు.

ఇప్పుడు ఈ సభలో తూర్పు జర్మన్‌లు ఒక ఆరుగురుండి, పశ్చిమ జర్మన్‌లు ఒక ఆరుమంది సలహాదార్ల హోదాలో పాల్గొంటారు. దీనితో సభనుగూర్చిన తగాదా పూర్తి కాలేదని, సభలో ప్రాతినిధ్యాన్నిగూర్చి మరికొన్ని తగాదాలు వున్నాయని రష్యావారు అంటున్నారు.

రేపు ఈసభ రష్యా విదేశాంగ మంత్రి గ్రోమికో అధ్యక్షతన జరుగుతుంది. అప్పుడు తిక్కిన విషయాలు చర్చకు రాగలవని గూడా రష్యన్ వర్గాలవారు చెబుతున్నారు.

నేటి సమావేశానికి ముందుగా అమెరికన్ విదేశాంగ మంత్రి వచ్చారు. ఆ తర్వాత బ్రిటిష్, ఫ్రెంచి, తూర్పు జర్మన్, రష్యన్ విదేశాంగ మంత్రులు చక్కా వచ్చారు. అందరికన్నా చివర పశ్చిమ జర్మనీ ప్రధాన ప్రతినిధి హెర్బిక్ హెర్మ్‌గ్రెని వేంచేశారు. ఈయన అమెరికాలో పశ్చిమ జర్మనీ రాయబారిగా వుంటున్నారు.

అగ్రరాజ్యాల విదేశాంగ మంత్రులంతా ఉల్లాసంగా వున్నారు. ఎవరి ముఖాన్ని చూచినా, చిరునవ్వుతో తాండవిస్తున్నాది. ముఖ్యంగా రష్యా విదేశాంగ మంత్రి శ్రీ గ్రోమికో ఎంతో ఉల్లాసంగా కన్పించారు.

అణ్వస్త్రపరీక్షల నిషేధం

బ్రిటిష్‌వైఖరి వివరిస్తు క్రుష్చేవ్‌కు మాక్మిలన్‌లేఖ

లండన్, మే, 11: భూగర్భంలో అణ్వస్త్ర పరీక్షలు జరిగినప్పుడు ఆ స్థలాలను తనిఖీచేయడానికి సంబంధించిన శాస్త్రీయ విషయాలను చర్చించడానికి తమ ప్రతినిధి వర్గానికి అనుమతివ్వాల్సిందిగా సోవియట్ ప్రభుత్వాన్ని కోరుతూ బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్ సోవియట్ ప్రధాని శ్రీ క్రుష్చేవ్‌కు ఒక లేఖ వ్రాసినట్లు నమ్మకమైన వర్గాల ద్వారా తెలిసింది. అన్ని రకాల అణ్వస్త్ర పరీక్షలపైన నిషేధం విధించడానికి ఒప్పందం కుదుర్చుకునే విషయమై రష్యావలెనే బ్రిటన్ కూడా సుముఖంగానే ఉన్నదని ఈ లేఖలో తెలిపారు. శాస్త్రీయ విషయాల చర్చకు అంగీకరించకపోతే శ్రీ ఐసెన్‌హోవర్ సూచించినటు అంచెలవారీగా ఒక సమగ్రమైన ఒప్పందం చేసుకోవడానికి బ్రిటన్ సిద్ధమేనని కూడా వివరించినట్లు తెలిసింది.

ఆఫ్ఘనిస్తాన్‌లో రష్యన్ సేనలులేవు

డెయిలీ టెలిగ్రాఫ్ వార్త ఖండన

టెహరాన్, మే 11: రష్యన్ సైన్యాలు ఆఫ్ఘనిస్తాన్‌లో ప్రవేశించినట్లు లండన్‌లో డెయిలీ టెలిగ్రాఫ్ పత్రిక ప్రచురించిన వార్త నిజం కాదని రష్యన్, ఆఫ్ఘన్ రాయబార ఉద్యోగులు తెలియజేశారు. రష్యన్ సివిల్ ఇంజనీర్లు, నిపుణులు మాత్రమే ఆఫ్ఘనిస్తాన్‌లో వున్నారని, వీరు వంతెనల, రహదారుల నిర్మాణంలో సహాయ పడుతున్నారని ఆఫ్ఘన్ రాయబారి చెప్పారు.

లండన్ వార్త పూర్తిగా అబద్ధమని వాషింగ్టన్‌లో ఆఫ్ఘన్ రాయబారి చెప్పారు.

హార్లీలి కొండకు గవర్నరు రాక

నుదనపల్లి, మే 10: గవర్నరు శ్రీ భీమసేన్ సచార్ దంపతులు చిత్తూరు నుంచి మదనపల్లికి వచ్చి హార్లీలీ కొండకు వెళ్ళారు. అక్కడ గవర్నరు దంపతులు మూడువారాలపాటు మకాం చేస్తారని తెలిసింది. రాష్ట్ర మంత్రి వర్గం సమావేశాలు ఈనెల 22, 23 తేదీలలో హార్లీలీ కొండపై జరుగుతవని కూడా తెలిసింది. (స్వ. వి.)

రాయబారాలు కొనసాగించడానికి పార్లమెంటరీ బోర్డుకు అధికారం

న్యూఢిల్లీ, మే 12: ఒరిస్సాలో కాంగ్రెస్ – గణతంత్ర పరిషత్‌ల మిశ్రమప్రభుత్వ నిర్మాణ ప్రతిపాదనకు అఖిల భారత కాంగ్రెస్‌సంఘం ఆమోదించి, ఈ విషయమై రాయబారాలు కొనసాగించడానికి పార్లమెంటరీబోర్డుకు అధికార మిచ్చింది.

ఈ ప్రతిపాదనపై ఓటింగ్ జరిగింది. అధికసంఖ్యాకుల ఆమోదంతో ఈ నిర్ణయం జరిగింది. ఇంతటితో మిశ్రమ ప్రభుత్వ నిర్మాణానికి ప్రతిఘటన సమసిపోయినట్లే.

నిర్ణయానికి ఎవరో ఒక్కరు మాత్రమే వ్యతిరేకత తెలిపినట్లు తెలిసింది. చర్చ మూడుగంటలసేపు చాలా జోరుగా సాగింది. అతి చిక్కుకలిగించే సమస్యపై ప్రయోజనకరమైన చర్చ సాగించినందుకు ప్రధాని శ్రీ నెహ్రూ అభినందించారు ప్రారంభంలో కొందరు ప్రతినిధులు ఈ ప్రతిపాదన పట్ల తీవ్ర వ్యతిరేకత తెలియజేయగా శ్రీ నెహ్రూ కలుగజేసుకుని, ఇటువంటి ముఖ్య సమస్యలు విషయంలో అఖిల భారత కాంగ్రెస్ సంఘ సూచనలనూ, అభిప్రాయాలను కేంద్ర పార్లమెంటరీ బోర్డు దృష్టిలో ఉంచుకుంటుందని హామీనిచ్చారు. అంతటితో ప్రతిష్టంభన తీవ్రత తగ్గింది.

శ్రీయుతులు అన్సార్ హర్వానీ, అలూరాయ్‌శాస్త్రి, గోవింద సహాయ్, ఈ మిశ్రమ ప్రభుత్వ స్థాపనను వ్యతిరేకించారు. స్వాతంత్ర్యం వచ్చిన 12 ఏండ్లకు కూడా ఇంకా మాజీ భూస్వామ్యవర్గాల పలుకుబడికి లొంగాల్సి వచ్చినందుకు శ్రీ హర్వానీ విచారం వెల్లడించారు. అభివృద్ధి నిరోధక శక్తుల పిడికిలి చాలా బలంగా ఉన్న ఈ రోజుల్లో ఇటువంటి ప్రయోగం చేసి చూడటం చాలా ప్రమాదకరమని శ్రీ గోవిందసహాయ్ చెప్పినట్లు తెలిసింది ఇలా కలవడంవల్ల ముప్పుండు రాజస్థాన్‌లో కూడా భూస్వామ్య జమిందారీ శక్తులు విజృంభించే సూచనలు కలవని శ్రీ అల్లూరాయ్‌శాస్త్రి హెచ్చరించారు. శ్రీ బి. పట్నాయక్ (ఒరిస్సా) మాట్లాడుతూ ఈ కలయికవలన ఒరిస్సాలో కాంగ్రెసు బలహీనపడదని, పైగా సుస్థిరప్రభుత్వం ఏర్పడుతుందని చెప్పారు.

శ్రీ మొరార్జీదేశాయ్ సమాధానమిస్తూ కాంగ్రెసు తన ప్రాతిపదిక విధానాలను, కార్యక్రమాలను ఏమాత్రం విడనాడటంలేదని తెలిపారు.

కాంగ్రెసు-పరిషత్ మిశ్రమ ప్రభుత్వం గురించిన వివరాలను పేడో రేపో కేంద్రపార్లమెంటరీబోర్డు సిద్ధపరుస్తుంది. ఒరిస్సా ముఖ్యమంత్రి శ్రీ హరికృష్ణమెహతాబ్ నేటి సమావేశానికి వచ్చినా చర్చలో పాల్గొనలేదు.

భారతదేశంపైగా వ్యోమాస్త్రాల రవాణా

బ్రిటన్‌కు అనుమతి నిరాకరణ

వాషింగ్టన్, మే 11: అస్త్రాలి యూకు వ్యోమాస్త్రాలు పంపే నిమిత్తమాల్టీవులలోని "గాన్" వైమానిక స్థావరాన్ని బ్రిటన్ విస్తరింపజేస్తున్నట్లు "చోదితాస్త్రాలు: రాకెట్లు" అనే ఒక మ్యాగజైను వ్రాసింది.

రష్యాతో సంబంధాలు దెబ్బతినగలవన్న ఉద్దేశంతో భారత ప్రధాని శ్రీ నెహ్రూ భారత భూభాగంలో అనుమతి నిరాకరించినందున బ్రిటన్ ఈ అస్త్రాలు తీసుకువెళ్ళే విమానాలు ఆగడానికి "గాన్" స్థావరం విస్తరణకు పూనుకున్నట్లు తెలిసిందని ఈ మ్యాగజైన్ పేర్కొన్నది.

నిన్న కాంగ్రెస్ సంఘ రహస్య సమావేశంలో ఈ ప్రతిపాదనను గురించి చర్చ జరిగినప్పుడు కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ మొరార్జీ దేశాయ్ ఒరిస్సాలో మిశ్రమ ప్రభుత్వం ఏర్పడవలసిందేనని ఎన్నికలు జరిపినా అస్థిమిత పరిస్థితి తొలగదని వాదించగా, ఉప మంత్రి శ్రీ మిశ్రా ఒరిస్సాలో భూస్వాములతో కాంగ్రెస్‌కు ఎటువంటి పొత్తు తగదని హెచ్చరించారు. కాని మిశ్రా

(2 వ పేజీ చూడుడు)

పోచంపాడును పెద్ద ప్రాజెక్టుగాఅమలుచేయాలి

ప్లానింగ్‌కమిషన్‌కు, కేంద్రమంత్రికి పార్లమెంటుసభ్యుల విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 12: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వంనుండి నిర్దిష్టమైన ప్రతిపాదనలు వస్తే వానిని ప్రణాళికా రచనా సంఘం సానుభూతితో పరిశీలించగలదని ప్రణాళికా సంఘం సూచించారు.

ఈ మధ్య కొంతమంది పార్లమెంటు సభ్యులు కలిసి ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు శ్రీ వి. టి. కృష్ణమాచారి, సభ్యుడు శ్రీ సి. యం. త్రివేదిల వద్దకు రాయబారంవెళ్ళి పోచంపాడు ప్రాజెక్టును మేజరు ప్రాజెక్టుగ చేబట్టాలని కోరారు.

ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు, సభ్యుడు పోచంపాడుప్రాజెక్టు చిక్కుటి పథకమనీ, ఎక్కడి కక్కడ లాభం పొందుతూ అంచలవారీగా అమలు జరపటానికి వీలైన ప్రాజెక్టు అనీ అంగీకరించి రాయబార వర్గమునకు పై సమాధానం ఇచ్చారు.

సాంకేతికంగా ఈప్రాజెక్టు సౌష్టవంగా వుండటమే గాక వెనుకబడిన ప్రాంతం అభివృద్ధి అవుతుంది గనుక రైతులు వెంటనే మాగాణీ సాగుప్రారంభిస్తారని కూడా ప్రణాళిక సంఘం సభ్యులు భావిస్తున్నారు.

రాయబారవర్గంలో శ్రీయుతులు వినాయక్ రావు కురాట్కర్, హెచ్. పి. హెడా, ఇ. మన్నునూదనరావు, యం.ఆర్. కృష్ణ,సంగం లక్ష్మీబాయి, రాజ్ బహదూర్ గౌడ్, ప్రసాదరావు, రంగారావు, పి. హనుమంతరావు, కె. ఆపన్న వున్నారు.

ఇదేగాక ఇరవైమంది పార్లమెంటు సభ్యులు కేంద్ర ఇరిగేషన్‌మంత్రి శ్రీ హాఫీజ్ మహమ్మద్ ఇబ్రహీంను కూడా కలుసుకొని పోచంపాడు ప్రాజెక్టును మేజరు ప్రాజెక్టుగ అమలుజరపాలని కోరారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నుండి ఇల్లాంటి ప్రతిపాదనవస్తే తప్పకుండా సానుభూతితో పరిశీలిస్తామని కేంద్ర మంత్రి రాయబార వర్గానికి తెలియజేశారు.

పైన తెలిసినవారు గాక కేంద్ర మంత్రిని కలుసుకున్నవారిలో ఈ క్రిందివారు అన్నారు: శ్రీయుతులు పి. రామస్వామి, రామిరెడ్డి వారపరెడ్డి, కేశవరావు, వేదకుమారి, పి. రాజయ్య, అంజప్ప, అహమ్మద్ మొహియుద్దీన్, అక్బరు అలీఖాన్ నరోత్తమరెడ్డి,

పరిశ్రమాభివృద్ధికార్యక్రమంప్రభుత్వమే నిర్వహించాలి; పెట్టుబడిదార్లవల్లకాదు

నెహ్రూ స్పష్టీకరణ: చైనాను చూచిఅయినా ఉత్పత్తి పెంచడానికి నిర్విరామ కృషి చేయాలని విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 11: పెట్టుబడిదారీవర్గం నాయకుల వికత్థనాలను, భేషజపు ప్రసంగాలను ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ నేడు గట్టిగా విమర్శించడమేగాక, దేశాన్ని పారిశ్రామికంచేసే కార్యక్రమాన్ని పూర్తిగా, ఈ పెట్టుబడిదారీ నాయకుల చేతుల్లో పెట్టేందుకు వీలులేదని స్పష్టం చేశారు.

"ఈ పెట్టుబడిదారీవర్గం నాయకులను (కేప్టెన్‌లను) నేను చాలా మందిని ఎరుగున్నాను. దారికి ప్లానింగును గురించిన దృష్టి ఎంత మాత్రం లేదు. పరిస్థితులను సహకార దృష్టితో అవలోకనం చేసే శక్తి గూడా వీరికి లేదు. వీరిలో చాలా మంది నా మనస్సుకు రాలేదు. నాకు వీరు బాగా నచ్చలేదు" అన్నారు.

దేశంలో పుష్కలంగా పరిశ్రమలను అభివృద్ధిపరచనిదే శ్రేయోరాజ్యాన్ని నిర్మించడం సాధ్యం కాదని ముఖ్యంగా ఇనుము-ఉక్కు, పరిశ్రమలను, విద్యుచ్ఛక్తికు, బొగ్గును, అణుశక్తిని బాగా పెంచాలని, ముఖ్యంగా యంత్ర నిర్మాణ కర్మాగారాలను నిర్మించుకోవాలని, సాంకేతికులను పెంపొందించుకోవాలని చెప్పారు.

పెట్టుబడిదార్ల పరిశ్రమలు ప్రభుత్వ పరిశ్రమలు

అఖిల భారత కాంగ్రెసు సంఘం సమావేశంలో నేడు ప్లానింగును గూర్చి చర్చలు సాగాయి. ఇందులో మాట్లాడుతూ, ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ఇంకా ఇల్లా అన్నారు:

"పరిశ్రమలను అన్నింటిని పెట్టుబడిదారీ రంగానికి వదిలి లాభంలేదు. ఈ పెట్టుబడుదారులలో చాలామంది నాకు నచ్చలేదు. వీరు ఆ పనులు, ఈ పనులు చేస్తే చెయ్యవచ్చు. లాభాలుగూడా బాగా ఆర్జించవచ్చు. అసలు వీరి పరిశ్రమలకు ప్రభుత్వం రక్షణఅంటూ కల్పిస్తూ వున్నందువల్ల వీళ్లు పెద్దవాళ్లవుతున్నారు. పైగా వీరికే కావలసిన పనులన్నీ ప్రభుత్వం చేసిపెట్టాలి. అప్పులు ఇవ్వాలి. అప్పుడు వీరంతా నాయకులై పోతున్నారు. అప్పుడు వీరు మహా ప్రతిభగలవాళ్లయి పోతున్నారు. అయిపోయి పార్లమెంటులోను, బయటగూడా తమ గొప్పతనాన్నంతా ఒలకబోసుకుంటూ, ప్రభుత్వరంగాన్ని బహుదూరకాలుగా విమర్శిస్తూ వుంటారు. తామే దో పరిశ్రమలను బ్రహ్మాండంగా, నడిపిస్తున్నామని, ప్రభుత్వం నడపలేకపోతుందని వదంతులు లేవదీస్తున్నారు. నిజం ఆలోచిస్తే, ప్రభుత్వరంగంలో పరిశ్రమలు పని చేస్తున్నంత జయప్రదంగా, పెట్టుబడిదారీరంగంలో పరిశ్రమలు పని చేస్తున్నాయని చెప్పడానికి, నా మనుక్కు నాకు, మనస్సు ఒప్పడంలేదు. ప్రభుత్వరంగంలో పరిశ్రమలు ఉత్పత్తి లక్ష్యాలను అనుకున్న ప్రకారం సాధించడమే

(2 వ పేజీ చూడుడు)

పారిశ్రామికులకు వ్యవసాయదార్లకు శుభవార్త!
చిన్న తరహా పంచదార పరిశ్రమలను
తక్కువ పెట్టుబడితో స్థాపించి, అధిక లాభములను పొందండి!!
C. I. పెపులు, బెండ్స్, క్రౌసులు, సెంట్రిఫ్యూగల్ పంపులు, (12×10; 10×8; 8×6), కైసుమిల్లుకు కావలసిన పచ్చిబియ్యం పాలిషింగ్ కోన్లు, మెల్లర్లు, సెపరేటర్లు మొదలగునవి కావలసిన సైజులలో తయారుచేసి సప్లయి చేయబడును.
వివరములకు:
చోడే అప్పారావు ఇంజనీరింగ్ వర్క్స్
పోస్టుబాక్సు నెం. 8. ... కాకినాడ.
SWASTIK

సహకార పద్ధతిపై పరిశ్రమల నిర్వహణ

అనధికార తీర్మానానికి అ.భా.కాంగ్రెసుసంఘంఆమోదం

న్యూఢిల్లీ, మే 11: సాధ్యమైనంతవరకు దేశంలోని చిన్న, పెద్ద పరిశ్రమలను అన్నిటిని సహకార పద్ధతిన నిర్వహించాలని శ్రీ రామచంద్ర వికల్ ప్రతిపాదించిన ఒక అనధికార తీర్మానాన్ని అఖిలభారత కాంగ్రెసు సంఘం నేటి సమావేశంలో ఆమోదించింది.

నూతన సోషలిస్టువ్యవస్థ కనుగుణమైన నిబంధనావళిని కాంగ్రెసుసంస్థకు తిరిగి రచించాలని శ్రీ కె. హనుమంతయ్య ఒక అనధికార తీర్మానం ప్రతిపాదించారుగాని, దాని ముసాయిదాను ముందు కాంగ్రెసుఅధ్యక్షులాలికి పంపవలసిందిగా శ్రీ నెహ్రూ కోరగా శ్రీ హనుమంతయ్య ఉపసంహరించుకున్నారు. రాష్ట్రాలలోను, కేంద్రంలోను కాంగ్రెసు శాసనసభాపక్షాలకు ఒకే నాయకుడు తిరిగి ఎన్నికకావడం నిషేధించాలంటూ శ్రీ అబ్దుల్ గనీదార్ ఒక తీర్మానం ప్రతిపాదించారు కాని ఎవరూ బలపరచలేదు. శ్రీ నెహ్రూ ముందు యీ విషయంలో త్రోవచూపి ప్రాంతనాయకత్వం ఎలా వుండగలదో ఆయనే స్వయంగా చూడాలని కూడా ఆ తీర్మానంలో శ్రీ దారీ ఉదహరించారు. ఎవరూ దీనిని బలపరచనందున వీగిపోయింది.

అణ్వస్త్ర పరీక్షలవల్ల 9 కోట్ల టన్నుల మృత్యుధూళి ఉత్పత్తి

వాషింగ్టన్, మే 10: బ్రిటన్, అమెరికా, రష్యాలు, ఇంతవరకు జరిపిన అణ్వస్త్ర పేలుళ్లవల్ల సుమారు 9 కోట్ల టన్నుల రేడియో ధార్మిక ధూళి ఉత్పత్తి అయిందని కాంగ్రెసు ఉపసంఘం సమావేశంలో అణుశక్తి సంఘం పెల్లడించింది. బ్రిటన్, అమెరికాలు, 6½ కోట్లు, రష్యా 2½ కోట్లు టన్నులు ధూళిని ఉత్పత్తిచేశాయి. 1965 నాటికి క్రమంగా ఈ ధూళి అంతా క్రిందకు రాగలదని, అయితే మానవులకు రేడియో ధార్మికశక్తి సోకే ప్రమాదం బహుకొద్దేనని నిపుణులు సూచించారు

'పాకిస్తాన్‌తో సమష్టి రక్షణ ఏర్పాటుచేసుకున్నా భారతదేశం తటస్థంగానే ఉండవచ్చు'

—పాక్ అధ్యక్షుని సూచన

కరాచీ, మే 11: పాకిస్తాన్‌తో సమష్టిరక్షణ ఏర్పాట్లు చేసుకుని గూడా భారతదేశం తటస్థంగా వుండవచ్చునని, అయితే కాశ్మీర్ సమస్య, పంజాబు నదీజలాల తగాదా త్వరగా తేలితే నేగాని, ఈసమష్టి రక్షణ ఏర్పాట్లకు పాకిస్తాన్ ఆమోదించలేదని పాక్ అధ్యక్షుడు జనరల్ ఆయూబ్ ఖాన్ ఇవాళ అన్నారు.

ఈ సమస్యలు ఎంతత్వరగా పరిష్కారం అయితే అంతమంచిదని జనరల్ అయూబ్‌ఖాన్ భావిస్తున్నారని, అయితే భారతదేశం మొండితనాన్ని చూస్తే ఆయనకు విసుగు విచారం పుట్టకుపస్తున్నాయనిగూడా ఈ పత్రికలలోపడుతున్న వార్తలలో వుంది.

భారతదేశం-పాకిస్తాన్‌ల సమిష్టి రక్షణ ఏర్పాట్ల సంగతిని గూర్చి జనరల్ ఆయూబ్ ఇట్లా అంటున్నట్లు ఈ వార్తలలో వుంది "సమిష్టి రక్షణ ఏర్పాట్లు అంటే పాకిస్తాన్, భారతదేశాలు ఏదో సంధిని కుదుర్చుకోవాలని అర్థంకాదు. అటువంటి సంధులంటే భారతదేశం పైకిమహా భయాన్ని నటిస్తూ వుంటుందని నాకు తెలుసు."

భారత ప్రధాని నికలుసుకునే అవకాశం ఏమన్నా వున్నదా అంటూ జనరల్ అయూబ్‌ను విలేఖరులు ప్రశ్నించారు. అప్పుడు ఆయన ఇల్లా అన్నట్టు తెలుస్తోంది: ఈ సమావేశం జరగడానికి ముందు, అంగుబల్ల లాభం ఏమన్నావున్నదో, లేదో, చూచుకోవాలి. పూర్వం ఇటువంటి సమావేశాలు చాలా జరిగాయి. అయితే వాటివల్ల ఉపకారంకన్నా, అపకారం ఎక్కువజరిగింది.

జనరల్ అయూబ్‌ఖాన్ పై విషయాలు అన్నింటిని క్వెట్టాలో విలేఖరులతో గోష్ఠిచేస్తూ తెలియజేశారని కరాచీపత్రికలు వ్రాశాయి.

పెట్టుబడిదార్ల పరిశ్రమలు ప్రభుత్వ పరిశ్రమలు

అఖిల భారత కాంగ్రెసు సంఘం సమావేశంలో నేడు ప్లానింగును గూర్చి చర్చలు సాగాయి. ఇందులో మాట్లాడుతూ, ప్రధాన మంత్రి శ్రీ నెహ్రూ ఇంకా ఇల్లా అన్నారు:

"పరిశ్రమలను అన్నింటిని పెట్టుబడిదారీ రంగానికి వదిలి లాభంలేదు. ఈ పెట్టుబడుదారులలో చాలామంది నాకు నచ్చలేదు. వీరు ఆ పనులు, ఈ పనులు చేస్తే చెయ్యవచ్చు. లాభాలుగూడా బాగా ఆర్జించవచ్చు. అసలు వీరి పరిశ్రమలకు ప్రభుత్వం రక్షణఅంటూ కల్పిస్తూ వున్నందువల్ల వీళ్లు పెద్దవాళ్లవుతున్నారు. పైగా వీరికే కావలసిన పనులన్నీ ప్రభుత్వం చేసిపెట్టాలి. అప్పులు ఇవ్వాలి. అప్పుడు వీరంతా నాయకులై పోతున్నారు. అప్పుడు వీరు మహా ప్రతిభగలవాళ్లయి పోతున్నారు. అయిపోయి పార్లమెంటులోను, బయటగూడా తమ గొప్పతనాన్నంతా ఒలకబోసుకుంటూ, ప్రభుత్వరంగాన్ని బహుదూరకాలుగా విమర్శిస్తూ వుంటారు. తామే దో పరిశ్రమలను బ్రహ్మాండంగా, నడిపిస్తున్నామని, ప్రభుత్వం నడపలేకపోతుందని వదంతులు లేవదీస్తున్నారు. నిజం ఆలోచిస్తే, ప్రభుత్వరంగంలో పరిశ్రమలు పని చేస్తున్నంత జయప్రదంగా, పెట్టుబడిదారీరంగంలో పరిశ్రమలు పని చేస్తున్నాయని చెప్పడానికి, నా మనుక్కు నాకు, మనస్సు ఒప్పడంలేదు. ప్రభుత్వరంగంలో పరిశ్రమలు ఉత్పత్తి లక్ష్యాలను అనుకున్న ప్రకారం సాధించడమే

(2 వ పేజీ చూడుడు)

స్త్రీలకు ప్రత్యేక తరగతులు, హాస్టలు.
రవీంద్ర ట్యుటోరియల్ కాలేజి, కర్నూలు.
ట్యుటోరియల్ కాలేజీలలో అగ్రగణ్యమైనది.
ఎస్. ఎస్. ఎల్. సి; హెచ్. ఎస్. సి., మెట్రిక్, యింటర్., బి. యు. సి., బి. బి. సి. ఎ. డిగ్రీ తరగతులకు ఉత్తమ శిక్షణ యివ్వబడును.
(ఉస్మానియ, శ్రీ వెంకటేశ్వర, ఆంధ్ర, ఉత్కళ్ యూనివర్శిటీలు):
పరీక్షలలో విజయము పొందని విద్యార్థియొక్క పూర్తి ఫీజు వాపసు చేయబడును.
ఉత్కళ్ పరీక్షలకు ఒరిస్సా బయటనుండి హాజరగు ప్రైవేటు విద్యార్థులకు 1960 చివరి అవకాశము. ఇంటర్, బి. ఎ., బి. కాం., ఎల్. ఎల్.బి.
సర్వీసు నిబంధనలు లేవు.
2. వ భాష, తెలుగు (లేక) హిందీ (a) ఉర్దు వగైరా.
సూచన: కన్సెషన్‌కోరు విద్యార్థులు (కర్నూలు బీద విద్యార్థులు) డిగ్రీ తరగతులకు పొందిన స్త్రీ విద్యార్థులు, ఉత్కళ్ పరీక్షలకు హాజరు కాగోరు సైట్ క్లాసు విద్యార్థులు, ప్రైవేటు విద్యార్థులు వెంటనే ప్రవేశమునకు దరఖాస్తుచేయవలెను.
పూర్తి వివరాలకు, 25 నయాపైసల స్టాంపులతో దరఖాస్తుచేయండి.
కర్నూలు ఉస్మానియా కాలేజివద్ద.

గంటల పంచాంగం

వికారినామ సం॥ వైశాఖ శు॥ పంచమి
1959 సం॥ మే 13 బుధవారం
బు॥ పంచమి 12-18 పునర్వసు 21-41
వర్జ్యం 8-42 ల 10-26 కు.
శు॥ షష్ఠి మే 14 గురువారం
గు॥ షష్ఠి 13-18 పుష్య 23-6
వర్జ్యం 6-9 ల 7-51 కు.

ఆంధ్రపత్రిక

ఉదయమని మొదలుకొని
కడకరి యుత్రియము తన మదంబున కగు దా
కొడలకు పని సేయుటన్!
పరాయణము పరమదరంబదమల కెల్లన్
(మహాభారతము)

వికారినామ సం॥ వైశాఖ శు॥ పంచమి
బుధ వారం

జెనీవా సమావేశం

జర్మనీ భవిష్యత్తుపై చర్చలు జరపడానికి నాలుగు అగ్ర రాజ్యాల విదేశాంగ మంత్రులు జెనీవాలో మొన్న సమావేశం ప్రారంభించారు. ఇందులో అగ్ర రాజ్యాలతో పాటు-కేవలంసలహా దారుల హోదాలోనే అయినప్పటికీ - తూర్పు పశ్చిమజర్మనీ ప్రతినిధులు కూడా పాల్గొనడం విశేషం. ఉభయ జర్మనీల ప్రతినిధివర్గాలకు వుండవలసిన ప్రతిపత్తి విషయమై ఆదిలోనే కొంత పేచీవచ్చినప్పటికీ, నల్గురు విదేశాంగ మంత్రులు దాన్ని సంతృప్తికరంగా పరిష్కరించుకొని సభా కార్యక్రమాన్ని ఉపక్రమించడం ఒక విధంగా శుభసూచనగానే భావించవచ్చు. పశ్చిమ అగ్ర రాజ్యాల ప్రతినిధులు ఏవిధమైన అభ్యంతరాలు చెప్పని పక్షంలో తూర్పు జర్మన్ ప్రతినిధి ఈసమావేశంలో తన అభిప్రాయాలను వ్యక్తీకరిస్తూ మాట్లాడడానికి ఉభయ పక్షాలవారు అంగీకరించారు. దీన్ని తనకొక ఘనవిజయంగా సోవియెట్ రష్యా భావించవలసిన పని లేదు. ఇవి జర్మనీ సమస్యా పరిష్కారానికి జరుగుతున్న సమాలోచనలు కాబట్టి జర్మన్ ప్రతినిధుల భావాలు ఏవిధంగావున్నదీ అప్పటికప్పుడు తెలుసుకొనడమే మంచిది.

దాదాపు దశాబ్దాన్నరనుంచీ అపరిష్కృతంగా వున్న ఒక ప్రధాన అంతర్జాతీయ సమస్యపై జరుగుతున్న సమావేశం కాబట్టి ఇది చరిత్రాత్మకమైన సమావేశమనే చెప్పవలసి వుంటుంది. ఈ సమావేశ పర్యవసానం మీదే యూరప్ ఖండ శాంతితో పాటు ప్రపంచశాంతి కూడా చాలావరకు ఆధారపడి వున్నదనడంలో సందేహం లేదు. బ్రిటన్, అమెరికా, ఫ్రాన్సు, రష్యా విదేశాంగ మంత్రులు సాగిస్తున్న ఈ చర్చలు సానుకూలమైతేనే నల్గురు అగ్ర రాజ్యాధిపతులు ఉత్తరోత్తరా సమావేశమయ్యే అవకాశం వుంటుంది. రాజ్యాధినేతల సమావేశం జరిగినప్పుడే జెనీవా చర్చలలో జరిగే ఏ నిర్ణయాలైనా కార్యరూపం ధరించే వీలుంటుంది. అగ్రరాజ్య విదేశాంగ మంత్రుల సమాలోచనలు ఫలించినా, ఫలించకపోయినా రాజ్యాధినేతల సమావేశం జరగడం అవసరమని సోవియెట్ ప్రభుత్వం అభిప్రాయపడుతున్నది; బ్రిటిష్ ప్రధాని శ్రీ మాక్మిలన్ కూడా ఇదేఅభిప్రాయంలోవున్నారు. మిగతా పశ్చిమఅగ్రరాజ్యాల అభిప్రాయం మాత్రం ఈవిధంగా వున్నట్లు కనబడదు. జెనీవా చర్చలలో పాల్గొంటున్న పశ్చిమ ప్రభుత్వాలు పరిష్కారం సమస్యా పరిష్కారంపట్ల సంపూర్ణమైన నిజాయితీ ప్రదర్శిస్తేనే అధినేతల సమావేశంలో తాము పాల్గొనడం జరుగుతుందని అమెరికా మొదటినుంచీ స్పష్టపరుస్తూనే వున్నది. మేనెల 27-వ తేదీన తూర్పు బెర్లిన్‌ను తూర్పు జర్మనీకి అప్పగించివేస్తామనీ, తూర్పు జర్మనీతో ప్రత్యేక శాంతిసంధి చేసుకుంటామనీ రష్యా ఇదివరకే స్పష్టపరిచివున్నది. జెనీవా సమావేశం ఎంతకాలం జరుగుతుందో చెప్పలేము. రష్యా తన వైఖరి మార్చుకోకుండా లోగడ నిర్ణయాన్ని గడువు ప్రకారం అమలుజరిపితే అసలు ఈ సమాలోచనలే భగ్నం కావచ్చు; ప్రపంచ రాజకీయాలను అతి ఉద్రిక్తమైన వాతావరణం ఆవరించవచ్చు. పరస్పర విరుద్ధమైన దృక్పథాలతో సమావేశమవుతున్న నల్గురు అగ్ర రాజ్య ప్రతినిధులు తమ సమాలోచనలలో తీవ్ర ప్రతిష్టంభనే తెచ్చిపెట్టుకుంటారో, లేక, ఇచ్చి పుచ్చుకునే ధోరణిలో వ్యవహరించి జర్మనీ ఏకీకరణతో డ్పడతారో తేలడానికి ఎన్నోరోజులు పట్టకపోవచ్చు.

ఇరాక్‌కు బ్రిటిష్ ఆయుధాలు

లండన్, మే 11: ఇరాక్‌కు తగు మొత్తంలో ఆయుధాలు, టాంకులను సరఫరా చేయటానికి, రాయబారాలకు సిద్ధంగా ఉన్నామని బ్రిటిష్ ప్రభుత్వం నేడొక ప్రకటన చేసింది.

స్వల్పంగా విమానాలనుగూడా ఇరాక్‌కు సప్లయిచేయటానికి ఎసుతి లెసెన్సులు యిస్తామని, విదేశాంగ వ్యవహారాలశాఖ సహాయమంత్రి శ్రీ జాన్ ప్రాఫూమో, కామన్సుసభలో కొన్ని ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు.

ఆయుధాల సప్లయికి, ఇరాక్, బ్రిటన్‌ను అర్థించటం సాంప్రదాయంగా వస్తున్నదని వీరన్నారు.

ఈ విషయాన్ని గురించి ఇరాన్ పాలో యిక్కడ చర్చించామనీ, దీనికి ఆయన, ఆయన సహచారులు ఆమోదించారనీగూడా శ్రీ ప్రాఫుమో తెలియజేశారు.

ప్రభుత్వ నిర్ణయంలోని ఔచిత్యాన్నిగురించి లేబర్ సభ్యులు సందేహాలు వెలిబుచ్చారు.

ఇరాక్ కమ్యూనిస్టుదేశంగా మారిపోతున్నదా? అని మాజీ లేబర్ రక్షణ మంత్రి శ్రీ ఇమాన్యుయల్ షిన్‌వెల్ ప్రశ్నించారు.

దీనికి శ్రీ ప్రాఫూమో సమాధానం చెపుతూ, ప్రస్తుతం ఇరాక్ ప్రభుత్వం పూర్తిక మ్యూనిస్టు ప్రాబల్యంకింద ఉన్నదనటాన్ని ప్రభుత్వం ఆమోదించదన్నారు.

పశ్చిమాసియా స్థిరత్వాన్ని కాపాడటానికే ప్రభుత్వం యీ చర్యతీసుకొంటున్నదని మంత్రి వివరించారు.

పాక్ ప్రభుత్వాన్ని విమర్శించిన ఫలం

కరాచి, మే 12: ఆర్డినెన్సులు, నిబంధనలు, నిర్బంధాలు, ద్వారా ప్రభుత్వం ప్రజలకు ప్రాథమిక హక్కులు కూడా లేకుండా చేసిందంటూ ఆమ్యాయ ఘాటుగా ప్రసంగించిన కరాచీ న్యాయవాద సంఘ అధ్యక్షులు జడ్. హెచ్. లారీ స్థానే ఈసారి వార్షిక సమావేశంలో యస్. యం. న్యాయ కళాశాల ప్రిన్సిపాలు హసన్‌ఆలీ - ఎ - రహిమాన్ ఎన్నికయినారు.

భారత కాంగ్రెస్ సంఘ సమావేశాలు సమాప్తి

ఖరీఫ్ ఉద్యమాన్ని జయప్రదం చేయాలని ఇందిరాగాంధి విజ్ఞప్తి

న్యూఢిల్లీ, మే 12: ఖరీఫ్ పంట ఉద్యమాన్ని జయప్రదం చేసేందుకు హృదయపూర్వకంగా పనిచేయవలసినదిగా అఖిల భారత కాంగ్రెస్ సభ్యులకు కాంగ్రెస్ అధ్యక్షురాలు శ్రీమతి ఇందిరాగాంధీ విజ్ఞప్తిచేసింది. రెండవ పంచవర్ష ప్రణాళిక ఫలితాలకూ, మూడవ పంచవర్ష ప్రణాళికను తయారు చేయడానికీ పంటలను యెక్కువగా పండించడం, ముఖ్యంగా వర్షే ఋతువులో పంటలు ఎక్కువగా పండించటం అవసరమని శ్రీమతి ఇందిరాగాంధీ వివరించింది.

ఒరిస్సా రాజకీయ పరిస్థితి గురించి ఇవాళ్టి రండున్నర గంటలసేపు సమాలోచనలు జరపడంతో అఖిల భారత కాంగ్రెస్ మూడురోజుల సమావేశాలు పూర్తి అయినవి.

నాగపూర్ తీర్మానాలను అమలు జరిపే పద్ధతులలో అంటే సహకార వ్యవసాయ విధానాలలో శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాటు కానున్న శిక్షణ శిబిరాలకు కాంగ్రెస్ కార్యకర్తలను బిరిగా పంపించవలసినదిగాకూడా ముగింపు సమావేశంలో శ్రీమతి ఇందిరాగాంధీ కోరింది.

ప్రభుత్వోద్యోగిపై ఆరోపణలు

దర్యాప్తు పద్ధతి: కేంద్ర ప్రభుత్వ నిర్ణయం

న్యూఢిల్లీ, మే 11: ప్రభుత్వోద్యోగి తనవిధులు నిర్వర్తించే సందర్భంలో అతని ప్రవర్తన విషయమై పత్రికలు గాని, వ్యక్తులుగాని విమర్శించినట్లయితే ముందు ఒక ఉన్నతోద్యోగి ఎవరయినా రహస్యంగా విచారణ జరపాలని కేంద్రప్రభుత్వం నిశ్చయించింది. అమాయకత్వం వల్లగాని, సరిగ్గా తెలుసుకొనకపోవడం వల్లగాని, కక్షివల్లగాని ఆరోపణలు చేసినట్లు ఆ విచారణలో బుజువయితే ఆ ఉద్యోగి ప్రవర్తన గురించి ఇంకా న్యాయరీత్యా చర్య ఏదయినా అవసరమో కాదోకూడా పరిశీలించాలని ఈ ఉత్తర్వులో పేర్కొన్నారు. విచారణ ఫలితం మాత్రమే ప్రకటించితే, ప్రజల్లో విశ్వాసం కలగక పోవచ్చనికూడా ప్రభుత్వం అభిప్రాయపడింది. అయితే ఆరోపణలు చేసినవారిపై ప్రభుత్వమే స్వయంగా కోర్టుద్వారా చర్యలు తీసుకోవాలా లేక ఆ ఉద్యోగియే తీసుకోవాలా అన్నదికూడా ముందు ఆలోచించాలి. ఒకవేళ ఆ ఉద్యోగి ప్రవర్తన అనుమానాస్పదంగా తోచితే ప్రత్యేక పోలీసు దళానికి దర్యాప్తు నిమిత్తం నివేదించాలి. లేదా ప్రభుత్వమే ఆ శాఖ ద్వారా విచారణ జరిపించిగాని లేదా ఉద్యోగి తన నిజాయితీని న్యాయస్థానంద్వారా బుజువు చేసుకోవాలనిగాని ఆదేశించవచ్చు. క్రిమినల్ కేసు పెట్టదలచితే నేరం జరిగిన అరు నెలలలోగా పబ్లిక్ ప్రాసిక్యూటరు ఫిర్యాదు నమోదుచేయాలి.

హైదరాబాదు, మే 12: ఈనెల 8 వ తారీఖున నిర్మూరు కొగజ్ నగర్ లో సిర్ సిల్కు అధినివేశంలో అగ్ని ప్రమాదంవల్ల వందపాకలకు పైగా పరశురామప్రీతి అయిపోయినాయి.

అగ్నిమాపకదళంవారు ఈ సంగతి తెలిసిన వెంటనే అక్కడకు వెళ్ళి అరగంటలో మంటలను ఆర్పివేశారు.

ఎవరు ఎంత రెచ్చగొట్టినా భారతదేశం యుద్ధంలోకి దిగదు

రక్షణమంత్రి ప్రకటన: ఆర్థికాభివృద్ధికోసం రక్షణఖర్చు తగ్గించదలచినట్లు వెల్లడి

న్యూఢిల్లీ, మే 11: తనను ఎంతగా రెచ్చగొట్టినప్పటికీ, భారతదేశం పంచవర్ష పథకాలపైనే గాని, లేదా యుద్ధంలో గానీ ప్రవేశించదని రక్షణమంత్రి శ్రీ వి. కె. కృష్ణమేనన్ స్పష్టంచేశారు.

తన ఆర్థికవ్యవస్థను అభివృద్ధిపరచుకోవటంకోసం, రక్షణఖర్చును తగ్గించి వేయాలని, భారతదేశం గట్టిగా అభిలషిస్తున్నట్లు వీరు తెలియజేశారు.

భారతదేశం యొక్క విశాలాంధ్రప్యాన్నగా నే, 1959-60 కి రక్షణబడ్జెటులో కేటాయించిన 250 కోట్ల రూపాయలు చాలా స్వల్పమొత్తమని అమెరికా యుద్ధకళాశాల ఉద్యోగి విద్యార్థుల సమావేశంలో ప్రసంగిస్తూ శ్రీ మేనన్ పేర్కొన్నారు. ఈ విద్యార్థులు ఇక్కడికివచ్చి చూడుగోలైంది.

ఈ సందర్భంలో: పెరుగుతున్న అవసరాలు వున్నాయి. జనరల్ థామస్ పెర్ల్ లో కీలక నాయకత్వం వహిస్తున్నారు. ఇక్కడి అమెరికా రాయబారి శ్రీ ఎల్స్‌వర్త్ బంకర్, త్రివిధ దళాధిపతులు, రక్షణశాఖ కార్యదర్శి శ్రీ ఎ. పుల్లారెడ్డి, ఇంకా ఇతర ఈ స్థానాధికారులు ఈ సమావేశానికి వచ్చారు.

అమెరికా యుద్ధకళాశాల విద్యార్థులు ఏటా భారతదేశంలో పర్యటిస్తూ వుంటారు.

ఉన్న ఆస్పత్రులకు వైద్యులు లేరు!

క్రొత్త వెంపుకని ముఖ్య మంత్రి ప్రశ్న

కడప, మే 9: అనేక వైద్యశాలల్లో తగిన వైద్యులు లేక అవస్థపడుతుంటే, క్రొత్తవి నెలకొల్పి మాత్రంప్రయోజన మేమిటని ముఖ్య మంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి నిన్న పుల్లంపేటలో ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేయాలంటూ కొందరు సమర్పించిన వినతి పత్రానికి సమాధానంగా అడిగారు.

రాజంపేట, సిద్ధవటం తాలూకాల కాంగ్రెసు కార్యకర్తలు 60 మంది శ్రీ పి. బాసిరెడ్డి, శ్రీ పి. పార్థసారథి, అన్నా రాజన ముఖ్యమంత్రిని కలుసుకొని తొగుసుపేట ఇరిగేషన్ ప్రాజెక్టు తక్షణం నిర్మించాలని, దీనికి రు 86 లక్షలవుతుందని, 14 వేల ఎకరాలకు లాభం కలుగుతుందనీ తెలిపారు.

శ్రీ వెంకట సుబ్బారెడ్డి, శ్రీ జి. వెంకట్రామనాయుడు, శ్రీ వెంకట సుబ్బరాజు, ఈ ప్రాజెక్టు నిర్మాణంలో ఇక ఏమాత్రం ఆలస్యం జరిగినా అధికోత్పత్తికి దెబ్బతగిలి, రైతు ఆర్థికస్థితిని మరింతగా కృంగదీస్తుందని వివరించారు.

జిల్లా లారీ, బస్సు, యజమానుల తరపున శ్రీ బాషా మొహిద్దీన్ ఒక వినతి పత్రం సమర్పిస్తూ సర్చార్జి పెంచేసంకల్పం విరమించాలని, రహదార్లు మరమ్మత్తు చేయించాలని కోరారు.

వెలవలి, ఎర్రవపాలెం, కొర్రపాడు, గ్రామాల రైతులు శ్రీ సంజీవరెడ్డిని కలుసుకుని వెలువలిమూలఆయకట్టు దారులపై విధించిన పెనాల్టీలు వసూలు చేయరాదని కోరారు.

పరిశ్రమాభివృద్ధి ప్రభుత్వమే సాధించాలి

(1 వ పేజీ తరువాయి)

గాక, బ్రహ్మాండంగా లాభాలు గూడా చేస్తున్నాయి. సింద్రీలో ఎరువుల ఫ్యాక్టరీ, కలకత్తాదగర చిత్తరంజన్ కర్మాగారక, బెంగుళూరులో యంత్ర పరికరాల కర్మాగారం, హిందూస్థాన్ ఎయిర్‌క్రాఫ్ట్, పెంబ్రీలో పెన్సిలిన్ ఫ్యాక్టరీ, ఇంకా ప్రభుత్వరంగంలోని ఇతర కర్మాగారాలు, పారిశ్రామిక సంస్థలు ఎంతో బ్రహ్మాండంగా పని చేస్తున్నాయి. ప్రభుత్వం రంగంలోని ఉక్కు కర్మాగారాలు గూడా అద్భుతంగా పనిచేస్తున్నాయి.

బెంగుళూరులోని యంత్ర నిర్మాణ కర్మాగారం

ఈ సందర్భంలో నేను బెంగుళూరులోని యంత్రనిర్మాణ కర్మాగారాన్ని గురించి ఒకరహస్యం వెల్లడిచేయదలచుకున్నాను. ఇందులో చాలా కాలం విదేశీ నిపుణులు పని చేస్తూ వచ్చారు. ఆ విదేశీ నిపుణులు అక్కడ వున్నంతకాలం ఒక్కపని సరిగ్గా జరగలేదు. వారు వెళ్ళిపోయారు. మనవాళ్లు పనిచేపట్టారు, అంతే; పని బ్రహ్మాండంగా సాగుతోంది.

జర్మనీ, జపాన్‌లతో సాధ్యం

"పెట్టుపడిదారీ పద్ధతిని అనుసరిస్తే, పనులు సరిగ్గా జరగవు ఆ పద్ధతిలోనే కొన్ని లోపాలు వున్నాయి. ఆ లోపాలవల్లనే పని జరక్కుండా పోతూ వుంటుంది. జంషేడ్ జీతాలే 50 సంవత్సరాల క్రిందట మన దేశంలో ఉక్కు మిల్లును కట్టించుకున్నారు. కాని యీ 50 సంవత్సరాల అనుభవం 'ఎటువంటిదంటే, మన దేశంలో వారితో, ఒక ఉక్కు కర్మాగారాన్ని కట్టించుటలో వారి అంటే, ఆ కట్టడం తెలిసిన మనిషి కన్పించని అంత గొప్పది. ఈ సంగతి చెప్పడం అంటేనే ఆశ్చర్యంగా వుంటుంది. అసహ్యంగాను వుంటుంది. రష్యావారు, జపానువారుగూడా అదిలో ఉక్కు కర్మాగారాలను జర్మనీ వారిచేతనో, అమెరికావారి చేతనో కట్టించుకున్నారు. ఇట్లా మొదటి ఉక్కు కర్మాగారాలు ఆ దేశాలలో గూడా ఇతర దేశాల సహాయంవల్లనే ఏర్పడ్డాయి. కాని ఆ తర్వాత, అన్ని పనులు వారే చేసుకున్నారు. రెండో కర్మాగారాన్ని కట్టవలసి వచ్చేసరికి, ఒక రి సహాయంతో నిమిత్తం లేకుండా వారే కట్టుకున్నారు. ఒకసారి విదేశాల వల్ల తెప్పించుకున్న సరుకును, వాళ్లు, మళ్ళీ రెండోసారి తెప్పించుకోలేదు. కాని మనవాళ్ళో? ఈ 50 ఏళ్ళనుంచి ఇతరదేశాలమీద ఆధార పడుతూనే వున్నారు. ఇతరదేశాలనుంచి సరుకును దిగుమతిచేసుకుంటూనే వున్నారు. స్వంతంగా ఏపనినాచే సినా సర్వనాశం చేయడంలేక పోయారు. ఇప్పుడు ప్రభుత్వరంగంలో మూడు ఉక్కు కర్మాగారాల నిర్మాణం ఇతర దేశాల సహాయంతో పూర్తిఅయిన తర్వాత, నాలో కర్మాగారాన్ని స్వంతంగా నిర్మించుకోవాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోంది. అట్లా స్వంతంగా ఇంకో కర్మాగారాన్ని కట్టుకునే తాహత్తు ఇప్పుడు మనకు అచ్చింది.

"ప్రభుత్వ రంగంలో పరిశ్రమలు బాగా పనిచేయడం లేదనే భావం ఒకటి దేశంలో ప్రబలుతోంది. ఇది సరియైన భావంకాదు. దీన్ని నేను తొలగించదలచుకున్నాను. ప్రభుత్వరంగంలో పరిశ్రమలు ఎంతో బాగా పనిచేస్తున్నాయి. మనవాళ్లుగూడా, తగిన అనుకూలాలు ఇస్తే ఏ ఇతరదేశంవాడికీ తీసిపోని పద్ధతిలో పనిచేస్తారు. సాంకేతిక విషయాలు మనవాళ్ళకు అర్థమైనంత తేలిగ్గా ఇతరదేశాలవాళ్ళకు కావడంలేదని, ఇతరదేశాల నిపుణులే అంగీకరిస్తున్నారు. అందువల్ల సాంకేతిక నైపుణ్యాన్ని అలవరచుకోనే విషయంలో భారతీయులు సరుకుచాలనివాళ్ళనే భయంలేదు.

ప్లానింగ్ తెలిసకాదు

"ప్లానింగు అంటే పైకితేలిగ్గానే కన్పిస్తుందిగాని, వస్తుతః ఇదిచాలా జటిలమైన వ్యవహారం. ఇందులో అధికమైన భారాన్ని ప్రజలు వహించవలసి వుంటుంది. అట్లాకాదంటే పనిజరగదు. అందరి జీవితాలు బాగుపడాలంటే, వస్తూత్పత్తి అధికంకావాలి. ఉత్పత్తి అయిందీ సమంగా విభాగంకావాలి.

ఈ ప్రజలందరికి నిత్య జీవితావసరాలన్నా కనీసం లభించేట్లు చెయ్యాలంటే, మన దేశంలో వస్తూత్పత్తి, మామూలు 2% కన్నా, ఇంకో 2% ఎక్కువగా సాగాలి. అంటే సాలుకు 4% చొప్పున వస్తూత్పత్తి జరగాలని అర్థం; కాని అది గూడా చాలదు. ఈ నాలుగు పరసెంటు పెరిగితే, కొంతమంది సుఖపడతారు. అధిక సంఖ్యాకుల పరిస్థితికి భిన్నం ఏమీ వుండదు. అది మామూలుగానే "ఊసులో" మంటూ వుంటుంది. దాన్ని అభివృద్ధి అనడానికి వీలులేదు. అన్ని కారణాల వల్ల మన దేశంలో వస్తూత్పత్తిసాలుకు 4% కన్నా ఎక్కువగా కొనసాగుతూ వుండాలి. ఈ ఎక్కువ సాలుకు ఇంకో 2% గా వుండాలనుకుంటే, మనం మొత్తం సాలుకు 6% చొప్పున వస్తూత్పత్తిని పెంచుకుంటూ వుండాలి. ఇది తేలిగ్గా జరిగే పనికాదు. ఇంత పనిని ఎకదమ్మున కొనసాగించడం కష్టం అనుకుంటే, దేశం అడుక్కుపోతోంది. కాబట్టి పని లోపం కేరుండా, ఊపిరి సలపని పద్ధతిలో కొనసాగవలసి వుంటుంది.

"ప్రపంచంలో కమ్యూనిస్టు, కేపిటలిస్టు దేశాల విభేదాలు తీస్తూవుంటారు గాని, అది నిజమైన భేదం కాదు. నిజమైన భేదం, అభివృద్ధి చెందిన దేశాల మధ్య, చెందని దేశాల మధ్యవుంది. ఈ భేదం తొలగాలి తొలగాలంటే, అభివృద్ధి పనులు ముమ్మరం సాగాలి. అభివృద్ధి గతి అధికం కావాలి. ఒక విచిత్రమైన వేగంతో వస్తూత్పత్తిని సాగించుకుపోతు వుంటేనే గాని ఈ పని సరిపడదు. ఈవేగం ఏమాత్రం తగ్గినా, పరిస్థితి మరీ అర్థాన్నం అయిపోతుంది. అందువల్ల వేగాన్ని తగ్గించుకుని వెనకపడ్డమో, వేగాన్ని పెంచుకొని ముందుకు పోవడమో ఇదే ఇప్పుడు మనం జేల్చుకోవలసిన సమస్య.

ఈ వస్తూత్పత్తివ్యవహారంలో ముందు చూసుకోవలసింది. ఆహారధాన్యాలను సరించి; పంటలు బాగా పెరిగితే, ఇతర పరిశ్రమలకు కావలసిన పెట్టుబడులు గూడా పెరుగుతాయి. వ్యవసాయం గూడా పెరుగుతుంది. పరిశ్రమలను పెంపొందించు కోవడంవల్ల శాస్త్ర విజ్ఞానాన్ని, సాంకేతిక విజ్ఞానాన్ని, ఉత్పత్తి కార్యాలకు అనుసంధించడం వల్ల దేశాలు పైకివస్తాయని ప్రపంచానుభవంవల్ల తేలివుంది. పరిశ్రమలు పెరిగితే తప్ప నిరుద్యోగం సమస్య పరిష్కారం కాదు. కొత్తయంత్రాలను తీసుకువస్తే నిరుద్యోగం పెరిగేమాట నిజమే. అటువంటి ఇబ్బందులను సాధ్యమైనంతవరకు రాకుండా చేసుకుంటూ వుండాలి. అట్లా అని పరిశ్రమలే వద్దనడం సబబుకాదు.

"ప్రణాళికను గురించి అంచనాలు, అవ్వి, వయ్యడం తేలికే; కాని దాన్ని నిర్వహించడంలో ప్రజలు ఎంత భారాన్ని వహించగల్గుతారు అన్నదే అసలు ప్రశ్న, అదీ కాక ఇందులో ఇంకో సంగతివుంది, చైనాలో సాగుతున్న అభివృద్ధికార్యాలను మనదేశంలో జరుగుతున్న అభివృద్ధి కార్యాలను కొంతమంది పోల్చి విమర్శిస్తూవుంటారు. ఈపోలిక చెయ్యడం సంగతి బాగానేవుంటుంది గాని, విమర్శసంగతిమాత్రమే బాగావుండటంలేగు. చైనా అనుసరిస్తున్న పద్ధతులు, మనం అనుసరిస్తున్న పద్ధతులు ఒక్కటి కావు. పైగా ఆక్కడినుంచి వచ్చే లెక్కలుకూడా అదోవిధంగా వుంటాయి. ఉత్పత్తిపెరిగి పెరిగిపోతోందని ఒక మూల చెబుతూవుంటారు. ఇంకో మూల కమనీలు తగ్గించామంటారు. అట్లా అని ఆ ఉత్పత్తి లెక్కలు తప్పవనానికి వీలేల్లేగు. దీని అర్థం ఒక్కటే ఉద్పత్తి అయినగానాంధ్రలో, ఎక్కువభాగాన్ని వారు, పెట్టుబడి క్రింద తిరిగి ఉపయోగిస్తున్నారు. చైనాలో పంటలు ఎంతోబాగా పండుతున్నాయి. అయినా వారు దేశంలో వాటివాటికొన్ని రగ్గించి ఇతరదేశాలకు ఎగుమతిచేసి, అందుకుబదులు తమకు కావలసిన సరుకును తెప్పించుకుంటున్నారు. మనం అట్లా చెయ్యలేము. మనదేశంలో కేవలవస్తుతిని పెట్టలేము. అటువంటప్పటికి చైనా ప్రభుత్వం చేయగల్గుతుంది. అయితే, అటువంటి పనులు చెయ్యనిపక్షంలో అభివృద్ధిగావడమే కష్టం. మనంకూడా చైనావంటి యీ పాలాన్ని నేర్చుకోవాలి. కష్టపడి పనిచేయడం, ఉత్పత్తిని అధికంచేసుకోవడం, మితంగా వాడుకుంటూ, పెట్టుబడులు పెరగడం యీ పనులు చెయ్యకపోతే మనం కోరుకున్నవిధంగా నిర్వాహాలు చేయగలమంటారా? అని వీరు ప్రశ్నించారు.

అమ్మవారి ఊరేగింపులో ముగ్గురి స్వర్గారోహణం

విద్యుదాఘాతంవల్ల బెంగుళూరులో ప్రమాదం

బెంగుళూరు, మే 11: బెంగుళూరులో "అన్నెమ్మదేవతి" ఊరేగింపులో విద్యుదాఘాతంవల్ల ముగ్గురు వ్యక్తులు మరణించారు. ఇద్దరిని ఆస్పత్రిలో చేర్చారు. ఆస్పత్రిలో చేర్చిన ఇద్దరు కోలుకుంటున్నారు.

పూలతో చక్కగా చక్రంకట్టి అమ్మవారికి రథం ఊరేగింపు జరుపుతూవుండగా, దారిలో రథశిఖరం విద్యుత్తంత్రులకు తగులుకుంది. రథంలో ప్రత్యేకంగా డైనమో పెట్టి, విద్యుద్దీపాలు ఏర్పాటు చేశారు. ఈ రథం ఒకే సందులోంచి పోతూవుండగా, వీధి విద్యుద్దీపపు తీగలు పైన చెప్పినట్లు తగిలాయి. అప్పుడు డైనమోలో విద్యుత్ప్రవాహం అధికమైంది. ఆ సందర్భంలో రథం వెనకట్టున కూర్చుండివున్న జయరాం (22) అనే దర్జీ, డైనమో తీగమీదకు దూకాడు. వెంటనే విద్యుదాఘాతం దెబ్బతిన్నాడు. అతణ్ణి రక్షిద్దామని పోయి, విద్యుచ్ఛక్తి శాఖలో పనివాడైన మునీశ్వరప్ప అనేవాడు గూడా, అదేదెబ్బతిని ప్రాణాలు కోల్పోయినాడు. అక్కడికి దగ్గరలో వున్న కొగడా మనిషి, మగ ఇద్దరు కూలీలుగూడా విద్యాఘాతానికి లోనైనారు. ఈ ముగ్గుర్ని ఆసుపత్రికి తీసుకుపోయారు గాని, వారిలో ఒకకూలీ అక్కడి మరణించాడు. తక్కిన ఇద్దరు కోలుకుంటున్నారు.

ఊరేగింపుతోగూడా వస్తున్న విద్యుచ్ఛక్తిశాఖలైన్ మనుష్యులు, ఇన్‌స్పెక్టరు డైనమోతీగలను తొలగించి, రథానికి జరగబోతున్న ఘోర ప్రమాదాన్నుంచి దాన్ని కాపాడారు. వీరు ఈ పని చేసివుండని పక్షంలో ఇంకా సన్నద్ధ ప్రమాదం జరిగి, చాలామందికి ప్రాణాలు పోయివుండేవి.

ఈ ఉదంతం సంగతి తెలియగానే పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ డి. ఎన్. హూసాలి, జిల్లా పోలీసు సూపరింటెండెంటు శ్రీ దేవణ్ణ, పోలీసు డిప్యూటీ సూపరింటెండెంటు శ్రీ జ్ఞానేలు ప్రమాదం జరిగినవీధికి వచ్చి, పరిశీలన చేసిపోయారు.

ఆ తర్వాత మరణించినవారిని గురించి శవపంచాయితీ జరిగింది. ఇంకా ఇతర కార్యాక్రమాలు గూడా జరుగుతున్నాయి.

దక్షిణాఫ్రికాతో రాయబార సంబంధాల పునరుద్ధరణ

భారతదేశమే పూనుకోవాలని దక్షిణాఫ్రికామంత్రి ఎరిక్‌లో భావం

కేప్‌టౌన్, మే 11: భారత, దక్షిణాఫ్రికాలమధ్య రాయబార సంబంధాలు మళ్లీ నెలకొనాలన్నట్లయితే, భారతదేశమే ముందు పూనికవహించాలని, దక్షిణాఫ్రికా విదేశాంగ వ్యవహారాల మంత్రి శ్రీ ఎరిక్‌లో నేడిక్కడ చెప్పారు.

పిలిచితే యీ ఉభయదేశాలమధ్య రాయబార సంబంధాలను పునరుద్ధరించాలని శాసనసభలో ప్రతిపక్ష సభ్యులు కోరగా, శ్రీ లో పైవిధంగా సమాధానంయిచ్చారు.

జనరల్ స్మట్సుప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు, ప్రస్తుతి జాతీయ ప్రభుత్వం అధికారంలోకి రాకముందు, భారతదేశం, దక్షిణాఫ్రికాతో సంబంధాలను తెగతెంపులుచేసుకొన్నదని వీరు తెలియజేశారు. కెటాల్ భారతీయుల పట్ల దక్షిణాఫ్రికా ప్రభుత్వ వైఖరికి నిరసనగా భారతదేశం యీచర్య తీసుకొందన్నారు.

భారతదేశం, వాణిజ్య సంబంధమైన ఆంక్షలనుదక్షిణాఫ్రికాకు విధించిందనీ, యివి యింకా అమల్లోనే ఉన్నాయనీ గూడా మంత్రి తెలిపారు.

ఈ తెగదాను సరిచేసి రాయబార సంబంధాలను పునరుద్ధరించాలని, భారతదేశం నిజంగా కోరుతున్నట్లయితే కనీసం యీ ఆంక్షలనైనా ఉపసంహరించుకోవాలని శ్రీ ఎరిక్ లో సూచించారు.

భారతదేశంతో తమకు ఎలాంటి తగాదా లేదని సభకు హామీ యివ్వగలనన్నారు.

ఎక్స్‌ప్రెస్ ఎస్టేట్స్ యంత్రాలు కదపకూడదని కోర్టు ఉత్తర్వు

రిట్ విచారణ జులైకి వాయిదా

మద్రాసు, మే 12: ఎక్స్‌ప్రెస్ న్యూస్ పేపర్సు ప్రయివేటు లిమిటెడ్ యజమానుల తరపున శ్రీ రామనాథ గోయంకా పెట్టుకున్న రిట్ దరఖాస్తు ఇవ్వాళ్ళ హైకోర్టులో న్యా॥ శ్రీ ఎస్. రామచంద్రఅయ్యర్ ముందు విచారణకు వచ్చింది.

న్యాయమూర్తి ఉభయ పార్టీల వాదాన్ని విని చెనుక ఇచ్చిన తాత్కాలిక నిలుపుదల వుత్తర్వును కొన్ని షరతులకు లోబడి శాశ్వతం చేస్తూ వుత్తర్వుచేశారు. దరఖాస్తు విచారణను జులై మూడవ వారం వరకు వాయిదా వేశారు.

షరతులు: ఉద్యోగులు అర్జీదారుకు పంపినట్లు చెపుతున్న పైకమును తీసుకుంటారు. అర్జీదారుడు గెలిస్తే ఆ పైకమును పరిహారం, జీతం, శెలవుక్రింద ఇవ్వవలసిన జీతం గా పరిగణించి బడుతుంది. పనివారు నెగ్గితే సెలవారీజీతం క్రింద జమకట్టుతారు.

అర్జీదారుడు ఎక్స్‌ప్రెస్ న్యూస్ పేపర్సు ఎస్టేటులోవున్న యంత్రాలను కదపకూడదు. అయితే విజయవాడలో ఒకరికి అమ్మిన యంత్రాల విషయంలో కోర్టుకు దరఖాస్తు చేసుకొని వారి అనుమతి ప్రకారం వ్యవహరించవలసి వుంటుంది.

హరిప్రసాదరాయ నాటక కళాశాల

గుంటూరులో నిర్మించే కృషి

గుంటూరు, మే 9: అక్టోబరులో గుంటూరులో "ఆంధ్రనటపితామహ" హరిప్రసాదరాయ నాటకకళాశాలనూ, గ్రంథాలయాన్నీ నెలకొల్పేందుకు అవసరమైన ధనం సేకరించేందుకు ఆంధ్ర విజ్ఞాన లలితకళాపరిషత్ యాజమాన్యాన ఏకొండయ్య పంతులు హాలులో శ్రీ రాఘవ కళాసమితి పొండుపోద్యోగ విజయాలు నాటకం మొన్న ప్రదర్శించారు. సభకు శ్రీ

కంపెనీ మీటింగు :

ఆంధ్రబ్యాంకు, లిమిటెడ్,

(స్థాపితము : 1923)

హెడ్డాఫీసు : మచిలీపట్నం

1959 మే 11 వ తేదీన జరిగిన బ్యాంకు 35 వ వార్షిక వాటాదారుల సాధారణ సమావేశములో బ్యాంకుపై డైరెక్టర్ల బోర్డు అధ్యక్షులు

శ్రీమంతురాజు యార్లగడ్డ శివరామ ప్రసాద్ బహద్దరుగారు, ఎం ఎల్. ఏ., (చల్లపల్లి రాజాగారు) చేసిన ప్రసంగము.

మహాశయులారా,

ఈ మన 35-వ సాధారణ వార్షిక సమావేశమునకు విచ్చేసిన మీ కందరికీ నా హృదయ పూర్వక స్వాగతము. 1958 వ సం॥ తాలూకు బ్యాంకు లెక్కలను గూర్చి ప్రస్తావించుటకు ముందు, దేశములోని ఆర్థిక పరిస్థితులను గూర్చి క్లుప్తముగా సింహావలోకనము చేయుదును.

1958 లో ప్రపంచములోని పెక్కు దేశములలో ఆర్థికమాంద్యమేర్పడి అతి త్వరలోనే గడచిపోయి, చివరి అర్థ సంవత్సరములో పరిస్థితులు కొంతవరకు యథాస్థితికి వచ్చినవి. ముడిపదార్థముల ఎగుమతులమీదనే ఆధారపడి పారిశ్రామికముగా వెనుకబడిన దేశములు యీ ఆర్థిక మాంద్యమువలన ఎక్కువగా దెబ్బతినినవి. ఎగుమతులు లాభదాయకములుగా లేవు. వ్యాపార పరిస్థితులు అనుకూలమైనవి. భారత దేశము లో గూడ అట్టిస్థితియే ఏర్పడినది. రెండవ పంచవర్ష ప్రణాళిక కొలమున మూడవ ఏడైన 1958 లో మన మెన్నో యోగుణపాఠములు నేర్చుకొని క్లిష్టపరిస్థితుల మధ్య బయటపడినాము.

మన విదేశీమారకపు నిల్వలు మరింత తరిగినవి. అమెరికా దేశముతో "పబ్లిక్ లా 480" క్రింద అదనపు ఆహారపదార్థములను గూర్చి ఒడంబడిక చేసికొన్న కారణముచేత, మన మంటలు అంతగా పండకపోయినా, విదేశ నిల్వలపైన ఎక్కువ ఒత్తిడి కలుగలేదు. కాని, దేశములోని వస్తువుల ధరలు పెరిగి ప్రజలు కొనుగోలు శక్తి తగ్గినది. సకాలములో ఇతర దేశములున్నూ, ప్రపంచ బ్యాంకున్నూ ఉదారబుద్ధితో మనకు తోడ్పడినవి. ఈ తోడ్పాటులో మన ప్రణాళికను సరిదిద్దుకొని, మన జాతీయ కార్యక్రమమును కొనసాగించుకో గలిగినాము.

గత సంవత్సరములో మొత్తముమీద ఆర్థికముగా (Monetarily) మనస్థితి ఉత్సాహజనకముగా నున్నదనియే చెప్పదగును. షెడ్యూల్డు బ్యాంకుల డిపాజిట్లు 1958 డిసెంబరు ఆఖరుకు 306 కోట్ల రూపాయలు పెరిగినవి కాని బ్యాంకులు యిచ్చిన అప్పులు మాత్రము తక్కువగా చూపినవి. ప్రణాళికా కార్యక్రమాలకు ప్రభుత్వముచేసినఖర్చు అన్నూ, విదేశాలలో యంత్రపరికరములకొనుగోలు నిమిత్తము వ్యయము చేయడానికి పీలుకాకుండా విధింపబడిన నిబంధనల వల్లనున్నూ, ప్రభుత్వము, పరిశ్రమలకు ధారాళముగా యిచ్చిన డిక్రిడియేమను, డెపాజిటు రిజర్వులూనులున పరిశ్రమల స్టోమతు (Resources) పెరుగుటవలనున్నూ షెడ్యూల్డు బ్యాంకుల డిపాజిట్లు పెరుగుదలకు కారణములైనవి. "పబ్లికులా 480" క్రింద అమెరికా ప్రభుత్వము మనదేశములో నుంచిన రూపాయి నిల్వలుకూడా ఇంగుకొంతవరకు దోహదమిచ్చినవి. ఈ కారణములచేత ప్రస్తుతముగా 1958 లో బ్యాంకు డిపాజిట్లు చలామణిలో వున్నకోట్ల మొత్తమును మించినవి. క్రెడిటు డిపాజిట్లకన్న, బ్యాంకులలో ఫిక్సెడు డిపాజిట్లు అధికమైనవి. బ్యాంకులలోని సేవింగ్సు డిపాజిట్లు అధికమగుట సంతోషదాయకము, ఇంగువల్ల మధ్యతరగతి ప్రజలు పొదుపుచేసి కొంగలిగి బ్యాంకులలో తమ నిల్వలను ఉంచుటకు అలవాటు పడుచున్నారని తెలియగలదు. ప్రభుత్వము బ్యాంకులు యిచ్చు అప్పులపైని విధించిన నిబంధనల వలనున్నూ, పంటలు చెడిపోవుట వలనున్నూ, పరిశ్రమల సంపాదనాశక్తి పెరుగుటచేతనూ, బ్యాంకులు యిచ్చే ఋణముల తిన్నవల ఏర్పడి 1957 లో కన్న 1958 లో బ్యాంకు ఋణముల ఆవశ్యకత తగ్గినది. ఉమ్మడముగా వ్యాపారము జరిగే కొలదిమితిగూడా వెనుకటికన్న ఈ సంవత్సరము తగ్గినది. 1957 లో బ్యాంకు ఋణములు రూ. 68.7 కోట్లు పెరిగినవి కాని 1958 లో రూ. 8.5 కోట్లు మాత్రమే పెరిగినవి. అప్పులీయగా బ్యాంకులవద్ద మిగిలిన అదనపు ధనము షుమారు రూ. 203.8 కోట్ల రూపాయల వరకూ ప్రభుత్వ పత్రములలో ఉంచుట జరిగినది. అనగా 1957 లో కన్న 1958 లో బ్యాంకులు గవర్నమెంటు పత్రములలో ఉంచిన డబ్బు 100 కి షుమారు 50 చొ॥ అధికమైనది. ఈ కారణముగా ప్రభుత్వ పత్రముల ధరలు అధికముగా పెరిగినవి. ధనము ఫుష్కలముగా నుండుటచేత నే కేంద్ర, రాష్ట్రప్రభుత్వ ఋణసేకరణ కార్యక్రమములు జయప్రదములైనవి. రిజర్వుబ్యాంకు రేటుమాత్రము మామూలుగా 4% మీదనే నిలిచినది. బ్యాంకుల ఆర్థిక స్థోమతు పెరిగి, దేశముయొక్క ఆర్థికాభివృద్ధికి బ్యాంకులు చేయగలసహాయమును గూడా అభివృద్ధి చెందుచున్నది. 1958 సం॥ లో కొన్ని ఆందోళనకర పరిస్థితులు ఏర్పడినా, మొత్తము మీద ఈ సంవత్సరము సర్వతోముఖాభివృద్ధికి దారితీసినదనియే చెప్పవచ్చును.

ఇక మన బ్యాంకు విషయము: ది 31-12-1958 నాటి ఆస్తి అప్పుల పట్టికయున్నూ, ఆదాయవ్యయముల పట్టికయున్నూ, ఆడిటర్లు రిపోర్టున్నూ మీ కిదివరకే అందచేయడమైనది. మీ అనుమతితో నాటి నివేదికల్ని చదివినట్లుగానే భావించి 1958 లో బ్యాంకు వ్యాపారమును గూర్చిన కొన్ని ముఖ్య విషయముల నిచ్చుట ముచ్చటించెదను.

మన డిపాజిట్లు రూపాయలు 9.98 కోట్లనుండి సంవత్సరాంతమునకు 11.42 కోట్ల రూపాయలకున్నూ మన మిచ్చిన ఋణములు రూ 6.19 కోట్ల నుండి రూ 6.57 కోట్లకున్నూ పెరిగినవి. బ్యాంకు పెట్టుబడులు 3.46 కోట్లనుండి రూ 4.67 కోట్లకు పెరిగినవి. మన పుస్తకములలో చూపినవిలువ కన్న, ప్రభుత్వ ఋణపత్రముల మార్కెటు విలువ రూ 2 లక్షల అధికముగా నున్నది.

మన బ్యాంకు వ్యాపారము ఎక్కువగా పారిశ్రామికాభివృద్ధిగల ప్రాంతములయందుగాక వ్యవసాయ ప్రాంతములో నున్నది. అహారధాన్యములమీద అప్పులు పరిమితముగా ఇవ్వకుండా రిజర్వు బ్యాంకు ఈనాడు కూడ నిషేధములు అమలుజరిపినది. అందుచే ఇతరవిధములయిన వ్యాపారములకు మన పెట్టుబడులను మరల్చుటకు అవసరమేర్పడి, పరిశ్రమలకు పెట్టుబడులుచేయు ప్రయత్నము మీ బ్యాంకు చేయుచున్నది. నిజామాబాదు, రేపల్లె, రామచంద్రపురం, ప్రొద్దుటూరు, తిరుప్పూరు(మదరాసు రాష్ట్రములలో) లాగా సంవత్సరము బ్యాంకుయొక్క శాఖాఆఫీసులు స్థాపించుచుమైనది. లాభసాటిగా లేని కారణమున ఫిట్టిఫాలు, అనపర్తి ఆఫీసులు మూయడమైనది. మనదేశంయొక్క ఉత్తర దక్షిణరాష్ట్రములలోకూడ మన బ్యాంకు శాఖలను స్థాపించ సంకల్పించి రిజర్వుబ్యాంకు యొక్క అనుమతి కోరుచున్నాము. సంఘశ్రేయస్సు దృష్ట్యా రిజర్వుబ్యాంకు యిచ్చుచున్న ఆదేశాలను సక్రమముగ మన బ్యాంకు అనుసరింపుచున్నది.

డిపాజిట్లు ఎక్కువ పెరిగినా వాటిమీద హెచ్చువడ్డీలనే బ్యాంకులు ఈయవలసి వచ్చినది. డిపాజిట్లు సంపాదించడానికి బ్యాంకులు అవసరమయిన పోటీలుపడి వడ్డీరేట్లను పెంచకుండా ఒక అగ్రిమెంటు జరిగినది. అందుకు మన బ్యాంకుకూడా ది 1-1-1959 నుంచి అంగీకరించినది. కమ్యూనల్ బ్యాంకులమధ్య జరిగిన ఈ సామరస్యం సంతోషకరమైనది. అప్పులిచ్చుట, హుండీలు వసూలుపరచుట మొదలైన ఇతరవిషయములలో కూడా ఇట్టి అంగీకారమే ఏర్పడగలదని ఆశించుచున్నాము. దేశాభివృద్ధికి కమర్షియల్ బ్యాంకుల మధ్య సక్రమమైనపోటీ అవసరం.

ఈ సంవత్సరము జీవన ప్రమాణము (Cost of living index) పెరిగినకారణమున మన ఉద్యోగుల కరువు భత్యముకూడ పెంచబడినది. మేనేజిమెంటు, ఉద్యోగులమధ్య సాధారణముగా సుహృద్భావమే పెంపొందినది. సంస్థయొక్క క్షేమాభివృద్ధికి ఉద్యోగుల సహకార స్నేహములే అత్యావశ్యకము. తమ హక్కుల విషయములో నెట్లో, తమ విధులను నిర్వర్తించుటలో కూడ నట్లే మన ఉద్యోగులు జాగరూకులై యుండుదురని ఆశించెదను.

1958 మార్చిలో జనరల్ మేనేజరుగా ఉద్యోగ స్వీకారము చేసిన శ్రీ S. N. శర్మగారు ది 1-8-1959 నుండి విరమించు కొనినారు. జాయింటు జనరల్ మేనేజరుగా నున్న శ్రీ T. R. భగవతీ గారు బ్యాంకు జనరల్ మేనేజరుగా నియమితులైనారు.

మేనేజింగు డైరెక్టరు శ్రీ తాడేపల్లి శ్రీరాములు గారికిన్నీ, సాతోటి యితర డైరెక్టరులకున్నూ, వారు నా కిచ్చిన సహకారమునకు నా కృతజ్ఞత తెల్పుచున్నాను. హెడ్డాఫీసులోనూ, బ్రాంచి ఆఫీసులలోనూ పనిచేస్తున్న మన ఉద్యోగులందరకూ, సంస్థపట్ల వారు చూపుచున్న విశ్వాసమునకున్నూ, సంస్థను సేవించుటలోని శ్రద్ధకున్నూ నా కృతజ్ఞత, ఏ సంస్థ అభివృద్ధికైనా ఉన్నతమైన నైతిక వర్తనము, క్రమశిక్షణ అవసరమని హెచ్చరించుచున్నాను. ఆంధ్రదేశములో ప్రథమమైనదిగా గణనకు వచ్చిన ఈ సంస్థ వారిదేనని గుర్తించి, దాని అభివృద్ధికి మన ఉద్యోగులందరూ పూర్తిగా సహకరించవలదని నా విశ్వాసము.

ఇక సాలుసరి లెక్కలను మీ ఆమోదమునకై ప్రతిపాదింతును.

రక్షణశాస్త్ర పరిషత్ స్థాపన

ప్రయత్నాలు సాగుతున్నవని కృష్ణమీనన్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 10 : ఢిల్లీలో రక్షణ శాస్త్ర పరిషత్తు స్థాపించే ప్రయత్నాలు సాగుతున్నవని రక్షణశాఖా మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు ఇక్కడ పత్రికా విలేఖరులతో చెప్పారు. ఈ సంస్థ యుద్ధశాస్త్ర పరిశీలనకు సంబంధించినంతే మట్టుకు ఒక విశ్వవిద్యాలయంవలె ఉంటుంది.

ప్రత్యేకంగా ఎన్నుకొనే ఉన్నత సైన్యాధికారులకు, రక్షణశాస్త్రంపరిశోధన, అభివృద్ధి విషయంలో ఉన్నత శిక్షణ గరపడమేకాక, సాలుకు దాదాపు 25 మంది విద్యార్థులకు ఉపకారవేతనాలుఇస్తూ ప్రాథమిక శాస్త్రీయ పరిశోధన, పరిశోధనాలయాల కార్యక్రమంలో శిక్షణ గరపడానికికూడా పరిషత్తులో అవకాశంకల్పించనున్నట్లు శ్రీ మీనన్ చెప్పారు. శిక్షణపొందిన విద్యార్థులు తిరువాత కోరితే రక్షణశాస్త్ర సంస్థలో కాని, ఆ సంబంధమైన కార్యక్రమం నిర్వహించే ఇతర పౌరసంస్థలలో కాని చేరవచ్చు.

రక్షణశాస్త్ర పరిశోధనాభివృద్ధి కార్యక్రమం క్రింద జోధ్‌పూర్‌లోని రతనాడా భవనంలో నెలకొల్పే కొన్ని రక్షణ పరిశోధనాలయాలకు శ్రీ మీనన్ మే 16 వ తేదిని ప్రారంభోత్సవం చేస్తారుఈపరిశోధనాలయాలుఢిల్లీలోని రక్షణశాస్త్ర పరిశోధనాలయం అధికారం కిందఉంటవి. వాటిలోమరుభూములు పరిస్థితులు, సైనికులపైన పరికరాలపైన ఎడారులలోని వాతావరణ పరిస్థితుల ప్రభావం మున్నగునవి యాలకు సంబంధించిన పరిశోధన సాగుతుంది.

రక్షణపద్దుక్రింద మంజూరు చేసిన 300 కోట్ల రూపాయలలో పది లక్షలు మాత్రమే రక్షణ శాస్త్రానికి, పరిశోధనకు ఖర్చుఅవుతున్నదని, పళ్ళుమదేశాలు ఇందుకు విశేషంగా ఖర్చుచేస్తున్నవని శ్రీ మీనన్ అన్నారు. బ్రిటన్ రక్షణ పద్దులో నూటికి పదిపంతుల వరకు పరిశోధనకు ఖర్చు అవుతున్నది.

రక్షణకు సంబంధించినంత మట్టుకు అన్ని రంగాలలోను బలం పెంపొందించుకొనడానికి శాస్త్రీయ పరిశోధన సౌకర్యాలు ఆవశ్యకమని ఆయన అన్నారు.

బెంగుళూరులో విమాన అభివృద్ధి సంస్థ, కాన్పూర్‌లో 'ఏరోనాటికల్' అభివృద్ధి కేంద్రం స్థాపించడం జరిగింది.

ఏజెంట్లు కావలెను : కాశ్మీర్ ఎంబాయిడరీ అంగవస్త్రములు విక్రయించుటకు కావలెను. శాంపిల్సు వివరములు ఉచితం "Western Textiles, Ludhiana (100)"

సీ పీ డబ్ల్యు డీ., మద్రాసు

భారత అధ్యక్షుని తరపున

ఎగ్జిక్యూటివ్ యింజనీరు, మద్రాసు సెంట్రల్ డివిజన్ (ఉత్తరం) సి. పి. డబ్ల్యు. డి, కీల్పాక్, మద్రాసు. 10, వారిచే, సి. పి. డబ్ల్యు. డి., ఎం. ఇ. ఎస్ మరియు రైల్వేల అప్రూవ్డ్ కంట్రాక్టర్లవద్దనుండి, కొకినాడలో పి. అండు టి. బిల్డింగు కట్టుటకు 27-5-59 సాయంత్రము 3 గంటలవరకు, సీలు వేయబడిన టెండర్లు మరల కోరడమైనది. అందినవి వేయబడిన విలువకు రు. 3,07,621/-. బయానా సొమ్ము రు. 7691/-. బయానా సొమ్ము నగదుగా గాని లేక ట్రెజరీ చలానా ద్వారాగాని డిపాజిట్టు చేయని టెండర్లను ఖచ్చితముగా నిరాకరించబడును. తమ ఎన్‌లిస్టుమెంటును రుజువు చేస్తు, యిన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేటును చూపించి పై ఆఫీసు నుండి గాని లేక సబ్ డివిజనల్ ఆఫీసర్, విజయవాడ సెంట్రల్ సబ్ డివిజన్, సి. పి. డబ్ల్యు. డి. విజయవాడ వారి ఆఫీసు నుండిగాని, రు. 15/- (తిరుగరాదు) చెల్లించి, కాంట్రాక్టుకు చెందిన టెండరు ఫారములు, డ్రాయింగులు, యితర వివరములు పొందవచ్చును. 926 (30)

హిందుస్థాన్ ఎయిర్ క్రాఫ్టు (ప్రైవేట్) లిమిటెడ్.

బెంగుళూరు.

టెండరు నోటీసు

టెండరు నెం. HAL/PROv/425-59

బియ్యం, చక్కెర, పప్పులు, సోజి, శుభ్రపరచిన నూనె, టీపొడి, పాలపౌడర్ మొదలుకొనిటిన్ సామాగ్రులను 12 నెలవరి విభాగాలుగా 1959 జూన్ నుంచి ప్రతినెల రెండవ వారంలో సప్లయి చేయుటకు సీలు చేయబడిన టెండర్లు కోరడమైనది. టెండర్లు 1-6-1959 తేది ఉ. 10 గంటలవరకు తీసుకొనబడి, వెంటనే అర్హుల హాజరు కాగోరు టెండరర్ల సమక్షములో తెరువబడును. హిందుస్థాన్ ఎయిర్ క్రాఫ్టు ప్రైవేటు లిమిటెడ్, బెంగుళూరు వారిపేర, రు. 25/- పోస్టల్ ఆర్డరు ద్వారా చెల్లించి, దిగువ సంతకదారు ఆఫీసు నుంచి టెండరు ఫారములు పొందవచ్చును. టెండరు ఫారములు మార్చుకొనుటకు వీలులేదు. వాటి ఖరీదు తిరుగరాదు.

పర్చేజింగ్ మేనేజరు.

బెంగుళూరు, 8-5-1959.

'కృష్ణగిరితాలూకానుంచివచ్చే 3 గ్రామాలను వదలుకోరాదు'

తమిళ నాయకుల విజ్ఞప్తిపై ఆంధ్ర ప్రభుత్వానికి సరిహద్దు సంఘం హెచ్చరిక

హైదరాబాదు, మే 11 : కృష్ణగిరి తాలూకానుండి ఆంధ్రప్రదేశకు మార్చాలని పటాస్కార్ సిఫార్సుచేసిన మూడుగ్రామాలను వదులుకోవాలని అఖిల ఆంధ్రప్రదేశ్ సరిహద్దుసంఘం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వమునకు విజ్ఞప్తి చేశారు.

గత శనివారం హోసూర్‌లో జరిగిన సరిహద్దుసంఘం సమావేశమునకు సంఘ కార్యదర్శి శ్రీ సి. పి. సారథి అధ్యక్షత వహించారు. శ్రీ సారథి నేలం, చిత్తూరు సరిహద్దు ప్రాంతాలలో పర్యటించి ఇన్నాళ్లు ఉదయం హైదరాబాదుకు తిరిగి వచ్చారు. మరల శ్రీ సారథి జూన్ మొదటివారంలో ఒరిస్సా ఆంధ్ర సరిహద్దుల పర్యటనకు పోతారు.

హోసూరు తాలూకాలోను, కృష్ణగిరి తాలూకా వేపనపల్లి ప్రాంతాలను ఆంధ్రప్రదేశ్‌కు వదలవలసిందిగా కార్యవర్గం మదరాసు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్లుకూడా శ్రీ సారథి ఆంధ్రపత్రికప్రతినిధితో చెప్పారు.

హోసూరు సమావేశంలో చేసిన తీర్మానంలో కార్యవర్గం ఇల్లా చెప్పారు : "ప్రజాస్వామ్య పద్ధతులో దేశం అభివృద్ధికి భాషాప్రయుక్తంగా రాష్ట్రాల విభజన అవసరమే. అయితే ప్రాంతీయ భాషలో పాలన జరగాలనే ప్రాతిపదిక సిద్ధాంతమునకు అనుగుణముగా సరిహద్దు సమస్యలు పరిష్కారం కాలేదు.

మద్రాసు ప్రభుత్వానికి విజ్ఞప్తి

మద్రాసు, ఆంధ్రప్రదేశ్ సరిహద్దుల సమస్యకు శ్రీ పటాస్కార్ భారత ప్రభుత్వంవారి ఆదేశానికి భిన్నంగా తుదిపరిష్కారం ఇవ్వకపోవటం చాలా విచారకరం. హోసూర్ తాలూకాను, కృష్ణగిరి తాలూకా వేపనపల్లి ఫిర్కాను ఆంధ్రప్రదేశ్‌కు మార్చుటకు బదులు ఈ ప్రాంతం భవిష్యత్ త్రిభాషా ప్రాతిపదికపైన పరిష్కారం కావలసి వుంటుందని చెప్పి అధిక సంఖ్యాకులుగ వున్న తెలుగువారిని, తెలుగు తెలిసిన కన్నడీయులను తమిళుల దాక్షిణ్యమునకు వదిలి వేశారు. కనుక ఈ సంఘంవారు ఈ త్రిభాషాప్రాంత హోసూరు వేపనపల్లి, కోలారుల భవిష్యత్తు నుపటాస్కర్ తీర్పునుఅమలుజరిపేముందే మధ్యవర్తిని నియమించి పరిష్కారం చేయవలసిందిగా భారతప్రభుత్వాన్ని, మద్రాసు, ఆంధ్రప్రదేశ్, మైసూరు ప్రభుత్వాలను కార్యవర్గం కోరుతున్నది. పటాస్కార్ నివేదికను అమలుజరిపి, తిగాదాను వెంటనే పరిష్కరించుకోవాలని తొందరగ పుంటే మద్రాసు ప్రభుత్వం హోసూరు, వేపనపల్లి ఫిర్కాలను ఆంధ్రప్రదేశ్‌కు వదులుకోవాలి.

పటాస్కార్ సిఫార్సుచేసిన కృష్ణగిరితాలూకా మూడుగ్రామాలను వదులుకోవలసిందిగా తమిళనాయకుల విజ్ఞప్తితో అంతరార్థం సేలంజిల్లా తెలుగు ప్రాంతాన్ని, చిత్తూరుజిల్లాకు సంబంధం తెగగొట్టటానికి ఉద్దేశించి జరిగిందనీ అందువలన అల్లాంటి కోర్కెలను ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం మన్నించకూడదని చెప్పారు.

బహిరంగ ప్రదర్శన మందిరాల ఏర్పాటు

ముఖ్యమంత్రి సలహా

కడప, మే 7 : రాష్ట్రంలో బహిరంగ ప్రదర్శన మందిరాలు వీలైనన్ని ఎక్కువగా నెలకొల్పాలని, కడపజిల్లా ఇందుకు ఆదర్శప్రాయంగా వుందని ముఖ్యమంత్రి శ్రీ నీలం సంజీవరెడ్డి గత రాత్రి పోలీసులైన్సులో రవీంద్ర బహిరంగ ప్రదర్శన మందిరానికి ప్రారంభం చేస్తూ చెప్పారు.

జిల్లా కలెక్టరు శ్రీ ఎ. రామచంద్రారెడ్డి స్వాగతమిస్తూ విద్యార్థులలోసంగీత నాటక, అభిరుచి పెంపొందించేందుకు పోటీలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు. శ్రీ సంజీవరెడ్డి మాట్లాడుతూ అభివృద్ధిపనుల అమలుకు ప్రశాంత వాతావరణం, పరిస్థితులు, అవసరమన్నారు. పోలీసుదళం శ్రద్ధతో పనిచేసి యీ థియేటరు నిర్మించినందుకు అభినందించారు. తరువాత బహుమతులు పంచారు. బుర్రకథ, నృత్యప్రదర్శన జరిగాయి.

జంటనగరాల్లో పాల సరఫరా

సహకార సంఘం ఏర్పాటుకు ఆలోచన

హైదరాబాదు, మే 9: జంటనగరాల్లో సహకార పాల సరఫరా సంఘమును ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నారు. బొంబాయిలోని పాల సహకార సంఘం ఎల్లా పనిచేస్తున్నదీ చూచి వచ్చేందుకు ప్రభుత్వం త్వరలో ఒక ఉద్యోగిని అక్కడికి పంపుతున్నారు. జంటనగరాలలో సహకార పద్ధతిని పాల సరఫరా చేస్తే నిమిత్తం ప్రభుత్వం వారు 26 లక్షల రూపాయలు ఏర్పాటుచేశారు.

సంగ్రహ వార్తలు

హైద్రాబాదు, మే 10 : ఆస్పత్రులలోనూ వౌషధ శాలలోని సర్వీసును 1947 సంవత్సరపు పారిశ్రామిక వివాదాల చట్టం ప్రయోజనాల కొరకు మే 2 వ తేదీనుండి మరొక 6 నెలల వరకు ప్రజోపయోగకర సర్వీసుగా ప్రభుత్వం ప్రకటించింది.

* * *

ఆటవీశాఖ కొరకు భవనాలు నిర్మించుటకై ఉద్దేశించిన మన్యప్రాంతాలలో నిర్మాణాల పథకాన్ని 1959-60 లో గూడా కొనసాగించనానికి ప్రభుత్వం ఆమోదించి, లక్ష రూపాయలకు మించని ఖర్చు మొత్తాన్ని మంజూరు చేసింది.

* * *

హైదరాబాదు సనత్ నగర్‌లోని బయోకెమికల్ అండ్ సింథెటిక్ ప్రొడక్ట్సు కార్మికుల సంఘం భారత ట్రేడ్ యూనియన్ చట్టం క్రింద రిజిస్టరు అయింది. అధ్యక్షుడు శ్రీ జి. సంజీవరెడ్డి, కార్యదర్శి శ్రీ యస్. యం. రామస్వామి సనత్ నగర్ లోని హైద్రాబాదు లామినేటెడ్ ప్రొడక్ట్సు కార్మికుల సంఘంకూడా రిజిస్టరైంది. అధ్యక్షుడు శ్రీ యస్. యం. రామస్వామి, కార్యదర్శి శ్రీ కె. గోపాల్.

* * *

మహబూబ్ నగర్ జిల్లా జడచర్ల ప్రజలు బ్లాక్‌కాలనీ కొరకు ప్రీ ఎక్స్‌సైస్ బ్లాకుకు పడియకరాలు విరాళి మిచ్చారు. ప్రస్తుతం యిక్కడ ఒక బ్లాకు డేవలప్‌మెంటు ఆఫీసరు, 5 గురు గ్రామ సేవకులు ఉన్నారు. బ్లాకు ప్రారంభోత్సవ సమావేశానికి స్థానిక ప్రజలు 2000 రూపాయలు విరాళాలు వసూలు చేశారు. మే నెల మొదటి వారంలో ప్రారంభోత్సవం జరుగుతుంది.

* * *

గుంటూరు కోదండరామ రైస్‌మిల్లు యజమానులకూ, శ్రీ సత్యనారాయణ అనే కార్మికునికి మధ్య, సదరు కార్మికుని తొలగించిన కారణంగా ఏర్పడిన పారిశ్రామిక వివాదము పరిష్కారము నిమిత్తం గుంటూరులోని కార్మిక న్యాయస్థానానికి నివేదించబడింది. కార్మికుని తరపున గుంటూరు ఫ్యాక్టరీ కార్మికుల సంఘం పనిచేస్తున్నది.

* * *

గుంటూరులో ఎ.పి.జి. 267 బస్సు యజమాని శ్రీ జి. మల్లికార్జునరావుకూ శ్రీ జి. ఆంజనేయులు అనే పనివానికీ మధ్య, సదరు ఆంజనేయులును పనినుండి తొలగించిన కారణంగా ఏర్పడిన పారిశ్రామిక వివాదంకూడా పరిష్కారము నిమిత్తం గుంటూరు కార్మిక న్యాయస్థానానికి నివేదించబడింది. ఈ కార్మికుని తరపున గుంటూరుజిల్లా మోటారు కార్మికులసంఘం పనిచేస్తున్నది.

* * *

3 వ ప్రణాళికలో పరిశ్రమలకు రష్యా సహాయ అవకాశం

చర్చలకు భారత ప్రతినిధివర్గం మాస్కోకు ప్రయాణం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

న్యూఢిల్లీ, మే 11 : కేంద్ర ఉక్కు, గనులు, ఇంధనాల శాఖమంత్రి సర్దార్ స్వరణ్‌సింగ్ నాయకత్వాన భారత ఆర్థికబృందం ఒకటి, రేపు 14 వ తారీకున రష్యా వెళ్తున్నారు. తృతీయ ప్రణాళికలో పరిశ్రమాభివృద్ధికి రష్యా సహాయ అవకాశాలనుగురించి ప్రస్తుతం నిర్మాణంలోఉన్న దాదాపు ఒక డజనుదాకా, పెద్దా, చిన్నా పారిశ్రామిక ప్రాజెక్టులకు యంత్రసామగ్రుల దిగుమతిగురించి వీరు సోవియట్ అధికారులతో చర్చలు జరుపుతారు.

ఈ ప్రాజెక్టులకు విదేశీద్రవ్యమే రు 350 కోట్ల దాకా ఖర్చు అవుతుంది. సర్దార్ స్వరణ్ సింగ్, సెక్రటరీకి విలేఖరులతో మాట్లాడుతూ, తమ బృందం పర్యటన ఉద్దేశ్యాలను వివరించారు. ప్రస్తుతం అమల్లో ఉన్న భారత, సోవియట్ వ్యాపార ఒప్పందమును మార్పుచేయటం ద్వారా, ప్రభుత్వ పెట్టుబడిరంగాలకు కావలసిన యంత్రాలను దిగుమతి చేయటానికి ఆలోచిస్తున్నామని వివరించారు.

భారతదేశంలో ఉక్కు ఉత్పత్తి పెరిగింది. కాంట్రాక్టు యిచ్చిన మేరకు పెరిగిపోయిన ఉక్కు దిగుమతులు ఇక తగ్గిపోతాయన్నారు. భారతదేశం, రష్యాకు చేస్తున్న ఎగుమతులు క్రమంగా హెచ్చుతూ ఉండటంవల్ల మనకు అక్కడికంటే నిలవ ఉంది. రష్యా నుంచి యంత్రాలను దిగుమతి చేసుకోటానికి యీ మొత్తాన్ని వినియోగించాలని భారతదేశం ఉద్దేశిస్తున్నది. మూడవ ప్రణాళికలో పారిశ్రామికాభివృద్ధికి రష్యా సహాయ సహకారాలను సాధించే అవకాశాలను గూడా యీ బృందం పరిశీలిస్తుంది.

భిలాయ్ ఉక్కు కర్మాగారం విస్తరణ, రాంచీవద్ద భారీయంత్ర నిర్మాణ కర్మాగారము, దుర్గాపూర్ వద్ద గనులసామగ్రి కర్మాగారము, భోపాల్ భారీవిద్యుత్ కర్మాగారము యింకా రసాయనిక ఇంజనీరింగ్ పరిశ్రమలు, పెట్రోలియం పరిశ్రమలు మొదలైనవాటిని ఉదాహరణలక్రింద చేర్కొన్నారు.

ఏదైనా ఒక ప్రాజెక్టుకు పెట్టుబడి పెట్టటానికి వీలుగా పెద్దమొత్తంలో పరపతిని వీరు కోరుతారు.

భిలాయ్ ఉక్కు కర్మాగారానికి, రాంచీ భారీ యంత్రనిర్మాణ కర్మాగారానికి, కోర్బావద్ద బొగ్గుశుద్ధి యంత్రాలకు, దుర్గాపూర్ గని పరికరాలు, కళ్ళుద్దాల ఫ్యాక్టరీలకు, రష్యాసహాయం చేసింది. ఇంకా బరానీవద్ద నూనె శుద్ధి కర్మాగారానికి, బోధకర్మాగారానికీగూడా పెట్టుబడి పెట్టింది.

భారతబృందంలో పరిశ్రమలమంత్రి శ్రీ మనుభాయ్ షా, మరో యిద్దరు ఉద్యోగులుగూడా ఉన్నారు.

శ్రీ షా, మాస్కో చర్చలు ముగించుకొన్నమీదట, జెకోస్లావేకియా, జపాన్ లనుగూడా దర్శిస్తారు.

రక్షణశాస్త్ర పరిషత్ స్థాపన

ప్రయత్నాలు సాగుతున్నవని కృష్ణమీనన్ ప్రకటన

న్యూఢిల్లీ, మే 10 : ఢిల్లీలో రక్షణ శాస్త్ర పరిషత్తు స్థాపించే ప్రయత్నాలు సాగుతున్నవని రక్షణశాఖా మంత్రి శ్రీ వి. కె. కృష్ణమీనన్ నేడు ఇక్కడ పత్రికా విలేఖరులతో చెప్పారు. ఈ సంస్థ యుద్ధశాస్త్ర పరిశీలనకు సంబంధించినంతే మట్టుకు ఒక విశ్వవిద్యాలయంవలె ఉంటుంది.

ప్రత్యేకంగా ఎన్నుకొనే ఉన్నత సైన్యాధికారులకు, రక్షణశాస్త్రంపరిశోధన, అభివృద్ధి విషయంలో ఉన్నత శిక్షణ గరపడమేకాక, సాలుకు దాదాపు 25 మంది విద్యార్థులకు ఉపకారవేతనాలుఇస్తూ ప్రాథమిక శాస్త్రీయ పరిశోధన, పరిశోధనాలయాల కార్యక్రమంలో శిక్షణ గరపడానికికూడా పరిషత్తులో అవకాశంకల్పించనున్నట్లు శ్రీ మీనన్ చెప్పారు. శిక్షణపొందిన విద్యార్థులు తిరువాత కోరితే రక్షణశాస్త్ర సంస్థలో కాని, ఆ సంబంధమైన కార్యక్రమం నిర్వహించే ఇతర పౌరసంస్థలలో కావి చేరవచ్చు.

రక్షణశాస్త్ర పరిశోధనాభివృద్ధి కార్యక్రమం క్రింద జోధ్‌పూర్‌లోని రతనాడా భవనంలో నెలకొల్పే కొన్ని రక్షణ పరిశోధనాలయాలకు శ్రీ మీనన్ మే 16 వ తేదిని ప్రారంభోత్సవం చేస్తారుఈపరిశోధనాలయాలుఢిల్లీలోని రక్షణశాస్త్ర పరిశోధనాలయం అధికారంకిందఉంటవి. వాటిలోమరుభూములు పరిస్థితులు, సైనికులపైన పరికరాలపైన ఎడారులలోని వాతావరణ పరిస్థితుల ప్రభావం మున్నగునవియాలకు సంబంధించిన పరిశోధన సాగుతుంది.

రక్షణపద్దుక్రింద మంజూరు చేసిన 300 కోట్ల రూపాయలలో పది లక్షలు మాత్రమే రక్షణ శాస్త్రానికి, పరిశోధనకు ఖర్చుఅవుతున్నదని, పళ్ళుమదేశాలు ఇందుకు విశేషంగా ఖర్చుచేస్తున్నవని శ్రీ మీనన్ అన్నారు. బ్రిటన్ రక్షణ పద్దులో నూటికి పదిపంతుల వరకు పరిశోధనకు ఖర్చు అవుతున్నది.

రక్షణకు సంబంధించినంత మట్టుకు అన్ని రంగాలలోను బలం పెంపొందించుకొనడానికి శాస్త్రీయ పరిశోధన సౌకర్యాలు ఆవశ్యకమని ఆయన అన్నారు.

బెంగుళూరులో విమాన అభివృద్ధి సంస్థ, కాన్పూర్‌లో 'ఏరోనాటికల్' అభివృద్ధి కేంద్రం స్థాపించడం జరిగింది.

ఏజెంట్లు

ఏలూరు, విజయవాడ, గుంటూరు, నెల్లూరు, మద్రాసు, కడప, చిత్తూరు, బెంగుళూరు, హైదరాబాదు పేలవు వినబడింపు రాక!

మీ జబ్బులకు పండిట్ దుర్గా దత్త శర్మ వైద్య వాచస్పతితో సంప్రదించండి.

1. ఏలూరు: ప్రతినెల 18 వ తేదీ (శు॥ 7 నుండి 11 వరకు) వసంత్ మహాలాడ్జి, ఫోన్: 90-A.
2. విజయవాడ: ప్రతినెల 18 వ తేదీ (మ॥ 12.30 సా॥ 4.0 వరకు) పెరీకం హోటలీ, మమత బిల్డింగ్స్, గాంధీనగర్ ఫోన్: 286.
3. గుంటూరు: ప్రతినెల 13 (సా॥ 5-0 నుండి 7-30) వరకు ఉడిపి శ్రీ కృష్ణభవన్ శేషన్ రోడ్డు. ఫోన్ 181.
4. నెల్లూరు: ప్రతినెల 14 వ తేది (ఉ॥ 7-30—మ॥ 11-30) హోటలీ అజంతా, ట్రంక్ రోడ్ ఫోన్: 100.
5. మదరాసు: ప్రతినెల 14వ తేది (సా॥ 3 నుండి 7-30) 28వ తేదీ (సా॥ 4—7-30) 29 వ తేది (ఉ॥ 7 30 నుండి 11-00 వరకు) ఉడిలాండ్రీహోటలీ, ఎడ్వర్డ్ ఎలియట్ రోడ్, మైలాపూర్, ఫోన్: 86461.
6. కడప: ప్రతినెల 15తేదీ ఉ॥ (7-30 12-30 వరకు ట్రావెలర్సు బంగాలా, రైల్వే స్టేషన్ రోడ్, ఫోన్: 72.
7. చిత్తూరు: ప్రతినెల 15 వ తేదీ (సా॥ 4 నుండి 7-30 వరకు) టరియంటల్ లాడ్జి, బోర్డింగ్, & లాడ్జింగ్, బస్టాండు
8. బెంగుళూరు: ప్రతినెల 16 వ తేదీ (ఉ॥ 7-30—12-30; 27 తేదీ (సా॥ 3—7-30) 28వ తేదీ (ఉ॥ 7-30—12-30) మద్రాసుఉడిలాండ్రీ హోటలీ వెం. 5 సంపంగ్ టాంక్ రోడ్. ఫోన్: 2161
9. హైదరాబాదు: ప్రతినెల 29 (సా॥ 4-0—7-30) 30వ తేదీ (ఉ॥ 7 30—12-30) తాజ్ మహాల్ హోటల్, కింగ్‌కోఠీ రోడ్, ఫోన్: 5591.

వేళలుతప్పుకుండుటకు వీరు విమానంలో వెళ్లుదురు. క్రింది వ్యాధులకు వీరి విజ్ఞాన వైద్యసలహాపొందుటకు పై వేళలను గమనింపుడు. మూలశంఖ గుండెజబ్బు, మతిభ్రమ, అజీర్ణవ్యాధులు, శ్వేతకుష్ఠు, నరముల బలహీనత, బోదకాలు, భగందరం, ఉబ్బసం, మూర్ఛ, ఆతమూత్రం, వాతరోగము, రక్తదోషాలు.

NAVRATNA KALPA PHARMACY
Iullundur City (India)



¼ H. P. నుండి 200 H. P. వరకు మోటారు లన్నిటికి సంప్రతించండి.
మనోహర్ బ్రదర్సు
37, ఎల్లబాలు చెట్టివీధి, మద్రాసు 1.
ఫోన్: 4274.

ట్రేడ్‌మార్కులకు, డిజైనులకు, ఆల్ ఇండియాగవర్నమెంటు రిజిస్ట్రేషన్ పొందుటకు, రైల్వే ప్రకటనలకు మమ్ము సంప్రదించండి. వివరములు ఉచితము.
L. R. Swami 3, Royapattah High oad, Madras-14. Phone: 85381.

వైద్యశాఖ నోటీసు

శ్రీకాకుళం ప్రభుత్వ హెడ్ క్వార్టర్సు ఆస్పత్రికి ఆహార వస్తువులు, ఆస్పత్రికి అవసరమయిన యితర వస్తువులను 1960 మార్చి 31 వ తేదీతో అంతముగు సంవత్సరానికి సరఫరా చేయుటకై దూస్తి కేటులో నిలువేసిన టెండర్లు శ్రీకాకుళం ప్రభుత్వ హెడ్ క్వార్టర్సు ఆస్పత్రి సూపరింటెండెంటుచే 1959 మే 26 సోమవారం మధ్యాహ్న 2 గంటల వరకూ తీసుకోబడతాయి. పైన పేర్కొన్న ఆసుపత్రిలో అవసరమైన వస్తువులు దిగువవిధంగా 8 విభాగాలు చేయడమైనది.

1. ఆహార వస్తువులు, నూనెలు
2. పాలు, పెరుగు, వెన్న
3. రొట్టె, బన్, బిస్కట్లు
4. మాంసము, గ్రుడ్లు, కోళ్లు, చేపలు వగైరా
5. పండ్లు
6. కూరగాయలు
7. మంచుగడ్డ, ఏరేటెడ్ వాటర్స్
8. బోర్డు, వంటచెరుకు:

టెండరు మరతులతో సహా వస్తువుల జాబితాను టెండరుఫారాల ప్రతులు రెండిటిని శ్రీకాకుళం హెడ్ క్వార్టర్స్ ఆసుపత్రి సూపరింటెండెంటు వద్దనుండి సెట్టు 1 కి రు. 2 లకు రెండు రూపాయలు-కు పొందవచ్చును. ప్రతి ఒక్క వర్గానికి రూ. 2 ల రుసుం విడివిడి చలానాలలో ఇండియా రిజర్వు బ్యాంకులో కాని హైదరాబాదు స్టేటు బ్యాంకులో కాని యే ప్రభుత్వ ట్రెజరీలోనైనా కాని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పరంగా "XXVII మెడికల్ మినిలేనియస్" పద్దుక్రింద చెల్లించి వాటిని హెడ్ క్వార్టర్స్ ఆస్పత్రి సూపరింటెండెంటుకు చూపి ఫారములు పొందాలి. టెండరు ఫారములు యిచ్చు నప్పుడు సెట్టు 1 కి 4 నయా పైసలు అమ్మకంపన్ను వసూలు చేయబడును.

ప్రతి టెండరుతోను సాల్వెన్సీ సర్టిఫికెట్టు జతపరచబడాలి. అది 1958 అక్టోబరు 1 న కాని అటుపిమ్మట కాని పొందబడినదై వుండాలి. దానిపై తహసీల్ దారు సంతకం వుండాలి. లేక గెజిటెడ్ ఆఫీసర్ చే ధృవపరుపబడిన దాని శుద్ధప్రతిని పంపవచ్చు. టెండరులో పాటు ఆదాయం పన్ను క్లియరెన్సు సర్టిఫికెట్ జతపరచాలి. లేని యెడల టెండరు అంగీకరించబడదు. కెట్లు దశాంశ పద్ధతిలో వ్రాయవలెను.

సం. సి. శేషగిరిరావు,
యం. సి., ఎమ్. బి. బి. ఎస్.
సూపరింటెండెంట్ ప్రభుత్వ హెడ్ క్వార్టర్స్ ఆస్పత్రి శ్రీకాకుళం.

ఆంధ్ర యూనివర్శిటి టెండరు నోటీసు

ఐదు హాస్టల్ బిల్డింగులకు ఎలెక్ట్రికల్ యిన్‌స్టాలేషన్ ఏర్పాటు చేయుటకు, రిజిస్ట్రారు, ఆంధ్ర యూనివర్శిటి వారు తేదీ వారిచే 22-5-59 తేది సా॥ 4 గంటలవరకు సీలు చేయబడిన టెండర్లు తీసుకొనబడి, అదే దినం సా. 4-5 గంటలకు తెరువబడును. టెండరు ఫారములు మొదలగువాటికి, వాటి ఖరీదు క్రింద రు 4/- చెల్లించి రిజిస్ట్రారుగారికి దరఖాస్తుచేసి పొందవచ్చును.

(సం) జి. వి. ఎస్. ఎల్. నరసింహం,
అసిస్టెంటు రిజిస్ట్రార్, (అకౌంట్సు)
యూనివర్శిటి ఆఫీసు, వాల్తేరు.
1-5-59.

—: మనవి :—

వరలక్ష్మి పిక్చర్సు "వీరభాస్కరుడు"

మా చిత్రం "వీరభాస్కరుడు" తమిళమునుండి 'డబ్బింగ్' చేసిన చిత్రమని ప్రజలలో దుష్ప్రచారము జరిగినట్లు మాకు వార్తలు వచ్చాయి. సదరు చిత్రము 'డబ్బింగ్' చిత్రము కాదనిమాత్రమే, అనేక వ్యయప్రయాసలకోర్చి, ఆంధ్రుల అభిమాన తారలతో తయారు చేయబడిన సరికొత్త తెలుగు చిత్రమని యిందుమూలాన ఆంధ్ర మహాజనులకు మనవి చేసుకుంటున్నాం...

11—5—59. వరలక్ష్మి పిక్చర్సు,
మద్రాసు-17.

టెండరు నోటీసు

తెనాలి తాలూకా పలివేలులో పేంచేసియున్న శ్రీ వేణుగోపాలస్వామి వారి దేవస్థానము తాలూకు యీ దిగువ పనులు చెయుటకు సీలు వేసిన టెండర్లు కోరబడుచున్నవి. టెండరు ది 25-5-59 సాయంత్రము 4 గంటలు వరకు పలివేరు గ్రామములో మేనేజింగ్ ట్రస్టీగారిచే తీసుకొనబడును. ఈ క్రింద పేర్కొనబడిన పనులకు వాటికి ఎదురుగా చూపిన టెండరు డిపాజిట్టు చెల్లించి రసీదు టెండరు దరఖాస్తులో జతపరచవలెను. వివరములు తెలుసుకొనగోరువారు మేనేజింగ్ ట్రస్టీ గారివద్దకు తెలుసుకొనవచ్చును. సదరు టెండరు అన్ని షరతులు పాటించుచు తెనాలి యిన్‌స్పెక్టరువారిచేత పరిశీలించబడును. పూర్తి 6 గంటలకు వెలువడును.

పనుల వివరం	హామీ మొత్తం	డిపాజిట్టు చేయవలసిన మొత్తం
1. ప్రదక్షిణ [illegible]	రు 530/-	50-00
2. [illegible]	రు 1865/-	100-00
3. [illegible]	రు 480/-	50.00

మేనేజింగ ట్రస్టీ: కల్లూరి భాస్కరయ్య.

క్రీడారంగం

లీసెస్టర్‌లో మంజ్రేకర్ గైక్వాడ్‌ల విజృంభణ

మొదటి ఇన్నింగ్సులో 8 వికెట్లకు 222 పరుగులు

లీసెస్టర్, మే 11: లీసెస్టర్ షైరుజట్టు, భారత క్రికెట్ జట్టులమధ్య జరుగుతున్న పోటీ రెండవరోజు ఆటలో భారత దేశం 8 వికెట్లకు 222 పరుగులు చేసింది. లీసెస్టర్ షైర్ మొదటి ఇన్నింగ్సుకంటె యీ పరుగులు యింకా 79 తక్కువ.

లీసెస్టర్ షైరు జట్టు మొదటి ఇన్నింగ్సులో 8 వికెట్లకు 301 పరుగులుచేసి ఆట డిక్లేర్ చేసింది.

భారతదేశం ఆటగాళ్ళలో ఆట్టేకు మొన్నటి ఆటలో మంచిదెబ్బ తిగిలింది. ఇంకో 15 రోజులదాకా యీయన ఆటలోకి దిగేందుకు వీల్లేదని డాక్టర్లు సలహాయిచ్చారు. అందువల్ల ఈఆటలో యీయన ఆడే అవకాశంలేదు. అందువల్ల భారతదేశం తరపున యింకొక ఒక అటగాడే ఆడేవీలుంది. ప్రస్తుతం జె సింహ, సురేంద్రనాథ్‌లు బాట్ చేస్తున్నారు. రేపు గూడా వీరే బాట్ చేస్తారు.

ఈ ఆటలో గయక్వాడ్, మంజ్రేకర్‌లు బాగా బాట్ చేశారు. అయితే గట్టిగా చెప్పకోవలసింది గుప్తేనుగురించి తీయన ప్రపంచ ప్రఖ్యాతిచెందిన బౌలరు బౌటుదగ్గర యీయనకు అంతి ప్రశ్న లేదు. అయినా యీ ఆటలో గుప్తే 31 పరుగులు చేశాడు. మూడు సార్లు బంతిని బౌండరీదాకా కొట్టాడు. గుప్తే విజృంభణమూపి, లంచ్‌కాలపు ఆటగాడు గెలోవెన్ 7 మెయిడెన్ బంతులనుగూడా బాల్ చేశాడు.

గయక్వాడ్, మంజ్రేకర్ లుయిద్దరూ కలిసి 108 పరుగులు సాధించారు. ఇందులో గయక్వాడ్ 57, మంజ్రేకర్ 51 పరుగులు చేశారు. మంజ్రేకర్ దాదాపు 4 గంటలసేపు బాట్ చేశాడు. ఇదేఆటను ముందుగూడామంజ్రేకర్ ఆడి ఉన్నట్లయితే బ్రిటిష్ టెస్టు ఆటగాళ్లు ఈయనను కొంచెం కోపుదలతో ఉంచుకోవలసి ఉంటుందనే పరిశీలకులు భావిస్తున్నారు.

తక్కిన ఆటగాళ్ళలో నాద్‌కర్ణి, కృపాల్ సింగులు కొంచెం బాగా ఆడారు. కృపాల్ సింగ్ 15 పరుగులకే ఔటు అయినాడు. నాద్‌కర్ణి 26 పరుగులు చేశాడు. జె సింహా ఇంకవరకు 15 పరుగులు చేశాడు. ఔటుకాలేదు.

స్కోరు: లీసెస్టర్ షైర్ - మొదటి ఇన్నింగ్సు: 8 వికెట్లకు 301 పరుగులు. (హల్లం 188, రెవిల్ 51.)

భారతదేశం మొదటి ఇన్నింగ్సు:

రాయ్	6
తమానే	5
గయక్వాడ్	57
మంజ్రేకర్	51
బోర్డె	3
కృపాల్ సింగ్	15
నాద్‌కర్ణి	26
జె సింహా (నాట్ అవుటు)	15
గుప్తే	31
సురేంద్రనాథ్ (నాట్ అవుటు)	0
ఎక్స్ట్రాలు	13
మొత్తం 8 వికెట్లకు	222

లీసెస్టర్ బౌలర్లలో బోషియర్ నాలుగు వికెట్లు తీసుకొన్నాడు. స్పెన్సర్ గెలోవెన్ 3 వికెట్లు పడగొట్టారు. గుప్తే క్, శాపేలులుగూడా బౌలుచేశారుగాని వారు పడగొట్టిన వికెట్లేమీ లేవు.

నరసింగరావు మెమోరియల్ ఫుట్‌బాల్ టూర్నమెంటు

వాల్తేరు, మే 11: గ్రంథి నరసింగరావు మెమోరియల్ ఫుట్‌బాల్ టూర్నమెంటులో నేడు జాలీ ఫ్రెండ్సు (బిట్రగుంట), ఇండియన్ రైల్వే ఇన్‌స్టిట్యూట్ (రాజమండ్రి) జట్లమధ్య, పెద్దకాపు మెమోరియల్ జట్టు (కాకినాడ), సౌత్ ఈస్టర్న్ రైల్వే (వాల్తేరు)ల మధ్య ఆటలు జరిగాయి.

ఇందులో పెద్దకాపు మెమోరియల్, యస్. ఈ రైల్వేజట్ల ఆట డ్రా అయినది. గోలులు లేవు.

జాలీ ఫ్రెండ్సు, రైల్వే ఇన్‌స్టిట్యూటుల ఆట పూర్తిగా నడిచింది. ఇందులో జాలీ ఫ్రెండ్సు, ఇన్‌స్టిట్యూటు జట్టును 1-0 గోలుతో ఓడించాయి.

ఉదయం స్పోర్ట్స్‌మెన్ క్లబ్బు వైజాగ్, మార్నింగ్ స్టార్ వైజాగ్ జట్లు, ప్రదర్శన ఫుట్‌బాల్ ఆడారు. ఇందులో స్పోర్ట్స్‌మెన్ క్లబ్బు, మార్నింగ్ స్టార్ జట్టును ఓడించింది.

నిలగిరి చాంపియన్‌షిప్ టెన్నిస్ టూర్నమెంటు

ఉదకమండలం, మే 11: లారీ బన్ స్టిట్యూటువారు నడుపుతున్న నీలగిరి చాంపియన్‌షిప్ టెన్నిస్ టూర్నమెంటులో యం. వి. జ. అప్పారావు, యం. వీ. యం. రామస్వామిని 6-3, 6-2 సెట్లతో వరుసగా ఓడించి సెమీ ఫైనల్సులో ప్రవేశించారు.

ఇంకో క్వార్టర్ ఫైనల్సు ఆటలో ఆర్. కె. రావు, పి. యల్. శేషగిరిని 6-0, 6-3 సెట్లతో ఓడించారు.

జూనియర్ సింగిల్సులో శంకర్ లింగం, జి.యస్. గజపతిని 3-6, 6-2, 6-0 లతో ఓడించి ఫైనల్సులో ప్రవేశించాడు.

మద్రాస్ ఇన్విటేషన్ హాకీ టూర్నమెంటు

మద్రాస్, మే 12: ఇవాళ మద్రాస్ ఇన్విటేషన్ హాకీ టూర్నమెంట్స్ సెమీఫైనల్సులో భోపాల్ బ్లూస్, సికింద్రాబాద్ రోవర్సు జట్లు యం. సి. సి. మైదానంలో ఆడుతాయి.

నిన్నటి ఆటలో ఇండియన్ నేవీ జట్టును, సెంట్రల్ రైల్వేజట్టు 1-0 గోలుతో ఓడించింది. హిందూస్తాన్ ఎయిర్ క్రాఫ్ట్ జట్టు మద్రాస్ XI ను యిదే గోలుతో ఓడించింది. ఇప్పటికు హిందూస్తాన్ ఎయిర్ క్రాఫ్ట్ జట్టు భాల్సాల్లోస్‌తో క్వార్టర్ ఫైనల్సు ఆడుతుంది.

నరసింగరావు గోల్డుకప్ ఫుట్‌బాల్

బిట్రగుంట-రాజమండ్రి జట్టుల విజయం

(ఆంధ్రపత్రిక విలేఖరి)

విశాఖపట్నం, మే 12: గ్రంథి నరసింగరావు మెమోరియల్ గోల్డుకప్ హాకీ టూర్నమెంటులో నేడు జరిగిన రెండు ఆటల్లోను, దక్షిణ రైల్వే ఇన్‌స్టిట్యూటు జట్టు (బిట్రగుంట) నింబుల్స్ ఫుట్ బాల్ క్లబ్ జట్టులు (రాజమండ్రి) విజయాలు సాధించాయి.

మొదటి ఆటలో దక్షిణరైల్వే ఇన్‌స్టిట్యూటు జట్టు, ఆంధ్రా స్పోర్టింగ్ యూనియన్ (జంషెడ్‌పూర్) జట్టును 2-1 గోలులతో ఓడించింది.

ఆట మొదటిభాగంలో బిట్రగుంట జట్టు మొదటిగోలు కొట్టింది. జంషెడ్‌పూర్ వారు. యింకో అరగంటలో దానిని తీర్చివేశారు. ఆతరువాత బిట్రగుంటజట్టు, జంషెడ్‌పూర్ జట్టుపై మరోగోలుకొట్టి వారిని ఆటలోనుంచి తొలగించారు.

రెండోఆటలో నింబుల్స్ ఫుట్ బాల్ క్లబ్ (రాజమండ్రి) పార్టీ స్పోర్టింగ్ క్లబ్బు (ఖరగ్‌పూర్)ను 1-0 గోలుతో ఓడించారు. ఈ జట్లమధ్య ఆట చాలా తీవ్రంగా నడిచింది. నింబుల్సుజట్టు రైట్ ఇంచందు ఖరగ్‌పూర్ జట్టుపై గోలుకొట్టాడు. దీనిని తీర్చాలని ఖరగ్‌పూర్ జట్టు చాలా ప్రయత్నం చేసిందిగాని, రాజమండ్రి జట్టు ఫార్వర్డులను, రక్షణవలయాన్ని, దాటటం కష్టమైపోయింది. రాజమండ్రి రక్షణవలయం ఆటగాళ్ళు, ఖరగ్‌పూర్ ఆటగాళ్ళను చుట్టుముట్టి - వారి ఆటలను సాగనియలేదు. ఆట చివరకు రాజమండ్రివారు గెల్చినట్లు ప్రకటించారు.

శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం

ఓ. ఎస్‌సి (ఆనర్స్) డిగ్రీ తదితర పరీక్షా ఫలితాలు

తిరుపతి, మే 8: శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం అధ్యర్థన 1959 మార్చి—ఏప్రిలలో జరిగిన ఈకింది పరీక్షలలో ఆధూనంబర్లు విద్యార్థులు కృతార్థులైనారు:

బి. ఎస్‌సి. (ఆనర్సు) డిగ్రీ పరీక్షు
రెండవ వార్షు.
రెండవ బ్రాంచి కెమిస్ట్రీ.
మొదటి తరగతి: 10 16.
రెండవ తరగతి: 11టు 15 17.
మూడవ బ్రాంచి-జూలజీ.
మొదటి తరగతి: ఎవరూ కృతార్థులు కాలేదు.
రెండవ తరగతి: 18 19 21టు 25.
మూడవ తరగతి: 20.
ఎమ్. ఎ. (ఆనర్సు) డిగ్రీపరీక్షు
ఫిలాసఫీ (బ్రాంచి-సైకాలజీ)
మొదటి తరగతి: ఎవరూ కృతార్థులు కాలేదు.
రెండవ తరగతి: 1 2.
ఇకనమిక్స్.
మొదటి తరగతి: ఎవరూ కృతార్థులు కాలేదు.
రెండవ తరగతి: 4 5.
3 వ నంబరు విద్యార్థి ఫలితం తరువాత ప్రకటిస్తారు.
ఎమ్. ఎస్‌సి. డిగ్రీ పరీక్షు.
ఫిజిక్సు:
మొదటి తరగతి: 1 3.
రెండవ తరగతి: 2 4.
గణితం.
మొదటి తరగతి: 9 టు13.

కంపోస్టు స్థలం విస్తరణ

రు 6 వేలు బుణంకోసం ఒ గోలు కౌన్సిల్ విజ్ఞప్తి

ఒంగోలు, మే 10: కంపోస్టు స్థలం విస్తరణకు రెండెకరాల భూమి కొనుగోలు నిమిత్తం రు 6 వేలు బుణం చేయాలని ఇటీవలి సమావేశంలో పురపాలక సంఘం నిశ్చయించింది. శ్రీయస్. నీలారామయ్య నాయుడు అధ్యక్షతన వహించాగు. పట్టణంలో మరో 12 మెర్కురీ దీపాలు అమర్చాలని తీర్మానించింది. లాయరుపేటలో ప్రాథమిక పాఠశాల నెలకొల్పవలసిన అవసరం లేదని అభిప్రాయం వెలిబుచ్చింది.

2 లలిత సంగీతం.
(211.3, 60.98 మీటర్లు)
సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 5-50 స్థానిక ప్రకటనలు వాణిజ్య వార్తలు (ఆంగ్లం) 6 అం. వా. 6-05 ఎవలె 6-15 టి. కె. స్వామినాథన్ 7 తె. వా. 7-15 వేణువు, గోటువాద్యం! నిలయ విద్వాంసులు 7-45 ఎవలె 8-30 శ్రోతలకోరిన పాటలు 9 అం. వా. 9-15 పుస్తకసమీక్షు 9-25 వాద్యసంగీతం 9-30 అ. భా. రూపక కార్యక్రమం 10 ఎవలె 10-30 ప్రసారసమాప్తి.

ఆకాశవాణి

గురువారం, మే 14

హైదరాబాదు (ఎ)
(405.4 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాత్ 6-35 కార్యక్రమ వివరణ 6-40 భక్తిరంజని 7 తె. వా. 7-15 అద్దేపల్లి నాగభూషణం నాదస్వరం (విజయవాడనుండి రిలే) 7-45 సంగీత శిక్షణ 8 అం. వా. 8-15 హిం. వా 8-30 హిందూస్థానీ సంగీత పాఠం.

మ॥ 12-30 శ్రీ సంసార్ 1 కార్మికుల కార్యక్రమం 1-30 కవ్వాలినాథ్ 1-50 తె. వా. 2 శాస్త్రీయ సంగీత 2-10 ఉ. వా. 2-20 బి ఎవలె.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వా. 6-15 మరాఠీలో కార్యక్రమం 7 తె. వా. 7-15 రూపకము (ఉర్దూ) 7-30 ఆరోజుల్లో ఒకనాడు కొండపీటి పిథిలో ప్రసంగం 7-40 విరామసంగీతం 7-45 రాగం, తానం, పల్లవి 8-30 కడపియో వార్తా చిత్రం 8-40 విరామసంగీతం 9 అం. వా. 9-15 ఉర్దూ వా. 9-30 అ. భా. రూపక కార్యక్రమం (మద్రాసునుండి రిలే) 10 అంబాదాస్ ఆట్టే 10-30 వాతావరణ నూచన ప్రసార సమాప్తి.

హైదరాబాద్-బి
(42.02 మీటర్లు)

ఉ॥. 6-30 ఎ ఎవలె.

(30.86 మీటర్లు)

మ॥ 12-30 పి. ఎస్. లక్ష్మి 1 ఎవలె 2-10 శాస్త్రీయసంగీత్ 2-20 వీణ! నిలయవిద్వాంసుడు.

(60.14 మీటర్లు)

సా॥ 6 ఎ ఎవలె 6-15 గ్రామ. కార్య. 7 తె. వా. 7-15 గ్రామ. కార్య. 7-30 ఎ ఎవలె 9-15 లలిత సంగీతం: సి. రామకృష్ణశర్మ 9-30 ఎ ఎవలె 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

విజయవాడ
(357.1 మీటర్లు)

ఉ॥ 6-30 సుప్రభాతం 6-40 భక్తి రంజని: త్యాగరాజ సంకీర్తనలు 7 తె. వా. 7-15 అద్దేపల్లి నాగభూషణం నాదస్వరం (విజయవాడనుండి రిలే) 7-45 సంగీత శిక్షణ 8 అం. వా. 8-15 హిం. వా 8-30 హిందూస్థానీ సంగీత పాఠం.

మ॥ 12-30 రుక్మిణీ సుందరరాజన్ 1 కార్మికుల కార్యక్రమం (హైదరాబాద్ నుండిరిలే) 1-30 బి. ఎస్. రాజం అయ్యంగార్ 1-50 తె. వా.

సా॥ 6 స్థానిక ప్రకటనలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 గ్రామకార్యక్రమం 7 తె. వా. 7-15 గ్రామ కార్యక్రమం 7-30 (హైదరాబాద్ నుండి రిలే) 7-40 విరామసంగీతం 7-45 రాగం, తానం, పల్లవి (మద్రాసునుండి రిలే) 8-30 (థిల్లీనుండి రిలే) 8-40 శాస్త్రీయ సంగీతం 9 అం. వా. 9-15 ఫిల్మ్ సంగీతం 9-30 అ. భా. రూపక కార్యక్రమం (మద్రాసునుండి రిలే) 10 [illegible] నాగభూషణం: నాదస్వరం 10-30 వాతావరణ సూచన, ప్రసార సమా పి.

మద్రాస్-ఎ
(319.1 మీటర్లు)

ఉ॥ 6.55 మంగళ శాసనం 7 తుదిప్రార్థన్ 7-10 వేద కార్యక్రమము (తమిళం) 7-15 [illegible] 7-30 [illegible] 8 మధురగీతం

మ॥ 1 మధురగీతం 1-30 గానమంజరి 1-40 హిం. వా. 1-50 గీతమంజరి 2 తి. వా.

సా॥ 5-30 కు. వి. మల్లయ్య నాదస్వరం 6-05 ప్రాంతీయ శెయిదిగళ్ 6-15 గ్రామసిగప్పిగ (తిరుచ్చిళ్ నుండి రిలే) 7-15 తి. వా. 7-30 తమిళ ప్రసంగం 7-40 వాద్యసంగీతం 7-45 రాగం తానం పల్లవి 8-30 ఢిల్లీనుండి రిలే 8-40 వాద్యసంగీతం 8-45 సంగీత మాల 9 అష్టపది, తరంగం: మల్లిక్ 9-30 అ. భా. రూపక కార్యక్రమం తమిళం (తిరుచ్చినుండి రిలే) 10 సంగీతామృతం 10-30 వాతావరణ సూచన ప్రసార సమాప్తి.

మద్రాస్ (బి)
(211.3, 41.32 మీటర్లు)

ఉ॥ 6-55 ఎవలె 7 తె. వా. 7-15 సంగీతమంజరి 7-30 ఎవలె 8 అం. వా.

(211.3, 31.28 మీటర్లు)

మ॥ 12 కార్మికుల కార్యక్రమం (తమిళం) 1 కదంబం 1-30 అం. వా. 1-40 గీతమంజరి 1 50 తె. వా.

2 లలిత సంగీతం.
(211.3, 60.98 మీటర్లు)

సా॥ 5-30 పాశ్చాత్య సంగీతం 5-50 స్థానిక ప్రకటనలు వాణిజ్య వార్తలు (ఆంగ్లం) 6 అం. వా. 6-05 ఎవలె 6-15 టి. కె. స్వామినాథన్ 7 తె. వా. 7-15 వేణువు, గోటువాద్యం! నిలయ విద్వాంసులు 7-45 ఎవలె 8-30 శ్రోతలకోరిన పాటలు 9 అం. వా. 9-15 పుస్తకసమీక్షు 9-25 వాద్యసంగీతం 9-30 అ. భా. రూపక కార్యక్రమం 10 ఎవలె 10-30 ప్రసారసమాప్తి.

మారెటుధరలు

హైదరాబాదు

హైదరాబాదు, మే 12: (శ్రీ కొత్తూరు సీతయ్యగుప్త, ఉస్మాన్ గంజ్, హైదరాబాదు.)

1 సన్నబియ్యం కొ.	66.72పా.73.82
2 దొడ్డుబియ్యం	56/57
3 అర్కు తుమ్మబియ్యం	58.75/60
4 19 నంబరు బియ్యం	56.50/60.00
5 గొట్టిబియ్యం	50/51
6 నెం. 24 బియ్యం	
7 ఎస్. కె. కె. బియ్యం	
8 కుసుమ	
9 కె. 12 బియ్యం	
10 ఢిల్లీ బోగాలు బియ్యం	
11 తెల్లజొన్నలు	40/43
12 దుపాతిజొన్నలు	33.00/33.50
13 పచ్చిజొన్నలు	
14 పసుపు	88/90
15 కందులు	66.00/69.25
16 ఎర్రకందులు చిన్నబి	50.00/60.75
17 పెసలు	43.00/65.75
18 మినుములు	57/58
19 లంకలు	
20 శెనగలు	49.25/50.25
21 ఉలవలు	37/38
22 వెల్లలు	56/68
23 మిర్చి	193/230
24 చింతపండు	105/138
25 ఉల్లిగడ్డ	12/16
26 గోధుమలు	70/76
27 ఎఱ్ఱగోధుమలు	63/65
28 మక్క గోధుమలు	
29 కుసుమలు	55/60
30 నువ్వులు	85/105
31 ఇలాతీపలుకు చిన్నది	64/69
32 ఇలాతీపలుకు పెద్దది	90/98
33 ఆముదాలు	71.25
34 పత్తిగింజలు	41.00/41.30
35 నూనె 12 శేర్లు	18.88
36 పెద్దకందిపప్పు	88/90
37 చిన్నకందిపప్పు	78/83
38 మినపప్పు	73/75
39 పెసరపప్పు	80/90
40 శెనగపప్పు	18/60
41 పీరశెనగపప్పు	70
42 [illegible]	61
43 [illegible]	127.50/131.25
44 ఇలాతీకాయి	

మద్రాసు

వెండి బంగారం ధరలు

మద్రాసు, మే 12:

సవరను (చిల్లరధర)	రు. 79-0-0
పెట్లా బంగారం తులం	122-0-0
నూసా బంగారం	రు. 120-8-0
వెండి దిమ్మెలు రెడి (100తు)	200-0-0
వెండి చిల్లరధర (తులం)	2-1-0

వేగుశెనగ నూనె
(500 పౌనుల బారువ 1 కి)
మద్రాసు గిడ్డంగివద్ద చిల్లరగా
ఎక్స్ పెల్లర్ 3% యస్. యస్. ఎ. రెడీ రూ. 372
(బారువ 1 కి రూ 25 ఎక్సైజు పన్ను అమ్మకంపన్నుతో సహా)

వేగుశెనగపప్పు
(531 పౌనుల బారువ 1-కి)
(ఎంపకోలపు వేగుశెనగపంట)
సుపీరియల్ రు. 187 188
బోల్టు రు. 183-184

కొబ్బరినూనె
(37½ పౌనుల డబ్బా 1-కి)
క్వీలన్ యం. యస్. రూ 39.50
ఆరోస్ రూ 38.25
రాజా రూ 38.25
(అమ్మకంపన్ను అదనం)

ఆముదం
500 తిరుపత్తూరు 380

చక్కెర
(2 హం)
పారిస్ 'N' 114.00
కలకత్తా 118.00

న్యూయార్క్ ప్రత్తిమార్కెట్

న్యూయార్కు, మే 11:
జూలై బాయిదా ధరలు ఈ వారి ఇలా ఉన్నవి:
ప్రారంభి ధర 35.15
ముగింపు ధర 35.31

బొంబాయి మార్కెట్

బొంబాయి, మే 12:

[illegible]	రు. 194.10 0
[illegible] రెడి	రు. 119 4 0
పసిరి	రు. 77-8-0

విశ్వోదయ గరల్సు హైస్కూలు, కావలి, నెల్లూరుజిల్లా.

దిగువ ఉద్యోగములకు 1-6-59 తేదికి మించకుండ దిగువ పంతెం దారులకు చేరునట్లు దరఖాస్తులు కోరబడుచున్నవి.

1. గ్రేడ్ I తెలుగు పండిట్ (స్త్రీ)
2. గ్రేడ్ II తెలుగుపండిట్ (స్త్రీ)
3. హిందీ పండిట్ (స్త్రీ)
4. సూయింగ్, మరియు డాయింగ్ ఉపాధ్యాయురాలు
5. ఫిజికల్ యిన్‌స్ట్రక్టర్స్
6. డాన్సు మిస్ట్రెస్ (డిప్లొమా పొంది యుండవలెను)

జీతం:
డాన్సు మిస్ట్రెస్: యోగ్యత ననుసరించి రు. 125/- వరకు మరియు భరువు బత్యము. ఇతర ఉద్యోగములకులోకల్ బోర్డు రూల్ల ప్రకారం,
కావలి డి. రామచంద్రారెడ్డి,
11-5-59 రెక్టార్.

వెలంనోటీసు

కనిపోయిన పోలీసు బస్సు ఎ.పి.ఎ. 393 నాడ్జి 1946 మూడల్ 22-6-59 మధ్యాహ్నము 3 గంటలకు జిల్లాపోలీసు ఆఫీసు ఆవరణములో బహిరంగ వేలములో విక్రయించబడును. విక్రయపు షరతులు పోలీసు రిజర్వు ఇన్‌స్పెక్టరు ద్వారా పొందవచ్చును.

(సం) మహమ్మదాలీ.
జిల్లా పోలీసు సూపరింటెండెంటు
అనంతపురం.

గుంటూరు మునిసిపాలిటి

జనరల్ టౌన్ ప్లానింగ్‌స్కీముక్రింద ఒక టౌన్ ప్లానింగ్ సర్వే